**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 184 | మంగళవారం, ఫిబ్రవరి 4, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ: సీఎం చంద్రబాబు

**లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై చంద్రబాబు సమీక్ష**

**పథకాల అమలులో అలసత్వం కనిపించకూడదని స్పష్టీకరణ**

**ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని సూచన**



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని... ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువుల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సీఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల స్పందనలో అసంతృప్తి వ్యక్తం చేసిన సదరు లబ్ధిదారుల వద్దకు వెళ్లి కారణాలు విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గానీ, వ్యవస్థలో లోపాల వల్ల గానీ సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని... అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో

(మిగతా 2వ పేజీలో)



## కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం

**రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మాన చర్చలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ**

**తెలంగాణ కులగణనలో విస్మయపరిచే అంశాలు వెలుగులోకి వచ్చాయి**

**సుమారు 90 శాతం దళితులు, ఆదివాసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల వారే..**

**దేశవ్యాప్తంగా కులగణనను చేపడితేనే అభివృద్ధి నమూనా సాధ్యమని వ్యాఖ్య**

**కులగణనలో కృత్రిమ మేధను వినియోగించాలని సూచన**

న్యూఢిల్లీ: తెలంగాణలో నిర్వహించిన కులగణనలో విస్మయపరిచే అంశాలు వెలుగులోకి వచ్చాయని.. జనాభాలో 90శాతం మంది దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, ఓబీసీ వర్గాలకు చెందినవారే ఉన్నారని లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశమంతటా ఇదే తరహా ధోరణి ఉందని, కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. సోమవారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో నిర్వ హించిన కులగణన అంశాన్ని ప్రస్తావించారు.

“తెలంగాణలో మేం కుల గణన నిర్వహించాం. అందులో విస్మయపరిచే అంశాలు గుర్తించాం. తెలంగాణలో సుమారు 90శాతం మంది దళితులు, ఆదివాసీలు,

(మిగతా 2వ పేజీలో)

## రాజ్‌తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం

**లావణ్య ఇంట్లోకి బలవంతంగా చొరబడ్డ మస్తాన్‌సాయి**

**రహస్య వీడియోలు ఉన్న హార్డ్‌డిస్క్ ఇవ్వాలని బెదిరింపు**

**నార్సింగి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు**

**ఒకరి అరెస్టు, మరొకరికి నోటీసులు, హార్డ్‌డిస్క్ సీజ్**

**గతంలో ఆమెపై మస్తాన్ అత్యాచారం చేసినట్టు ఆరోపణలు**




మణికొండ: సినీ హీరో రాజ్ తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం జరిగింది. గతంలో ఆమెపై అత్యాచారం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న, గుంటూరులో నమోదైన ఆ కేసులో నిందితుడిగా ఉన్న రావి బావాజీ మస్తాన్ సాయి ఈ దారుణానికి తెగపడ్డాడు. లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు సోమవారం మస్తాన్‌ను అరెస్టు చేశారు. అతడికి సహకరించిన గుంటూరు వాసి షేక్ ఖాజా మొయినుద్దీన్‌కు నోటీసులు జారీ చేశారు. పోలీసులు, బాధితురాలి కథనం ప్రకారం... లావణ్యకు మస్తాన్ సాయితో 2022లో పరిచయమైంది. ఆమెతో పలు సందర్భాల్లో వీడియో కాల్స్ మాట్లాడిన మస్తాన్ దాదాపు 40 కాల్స్ రికార్డు చేశాడు. 2023లో గుంటూరులో జరిగిన మస్తాన్ సోదరి వివాహానికి అతడు ఆహ్వానించడంతో లావణ్య వెళ్లింది. ఆ సందర్భంలో ఆమె తన వీడియోల విషయం ప్రశ్నించగా... తీవ్రంగా దాడి చేసిన మస్తాన్ ఆమెపై లైంగిక దాడికీ పాల్పడ్డాడు. వెంటనే ఆమె ఈ విషయాన్ని రాజ్‌తరుణ్‌కు

(మిగతా 2వ పేజీలో)



## ‘ఎమ్మెల్యేల అనర్హత’పై 10న తదుపరి విచారణ

**కేటీఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం**

**కౌశిక్‌రెడ్డి, వివేకానంద్‌ల పిటిషన్‌కు జత చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం**

**వీరి పిటిషన్ విచారణ సందర్భంగా ఇటీవల ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**

**అసెంబ్లీ ముగిసేలోగా నిర్ణయం తీసుకుంటారా? అని ప్రశ్న**



## 13న ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ

## ఎస్సీ వర్గీకరణపై సిఫారసులు రెడీ

**క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్**



హైదరాబాద్: సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు జస్టిస్ షమీమ్ అక్తర్ అధ్యక్షతన ఏర్పాటైన ఏకసభ్య కమిషన్ ఆ ప్రక్రియ పూర్తి చేసింది. సోమవారం సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఉపసంఘం కో చైర్మన్, మంత్రి దామోదర రాజనర్సింహ, సభ్యుడు మంత్రి పొన్నం ప్రభాకర్‌తో భేటీ అయ్యింది. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ చేసేందుకు అవసరమైన సిఫారసులతో కూడిన నివేదికను జస్టిస్ షమీమ్ అక్తర్ కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించారు. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు.. రాష్ట్ర మంత్రివర్గానికి సిఫారసులు చేయనున్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు సంబంధించి

(మిగతా 2వ పేజీలో)

# ఈనెల 17న సోమవారం ఎంవీఆర్పీఎస్ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహం నుండి అనంతపూర్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ.. ఎం వి ఆర్ పిఎస్ నేతల నిర్ణయం



అనంతపురం జిల్లా , జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 3: అనంతపూర్ ఎంవీఆర్పీఎస్ జిల్లా ముఖ్య నేతల సమావేశం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న ... రాయలసీమ ఇంచార్జ్ బోయ సాంబశివ...మాట్లాడుతూ పాలక పార్టీలు 67 ఏళ్లుగా వాల్మీకులను నమ్మించి మోసం చేస్తున్నారని ఇప్పుడైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ,గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు గతంలో 2017 లో అసెంబ్లీ లో తీర్మానం చేసిన ,తీర్మానాన్ని క్యాబినెట్లో చర్చించి కేంద్రపెద్దలతో మాట్లాడి పార్లమెంటులో పెట్టించి వాల్మీకుల చిరకాల కోరిక తీర్చాలని అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిసినా గౌరవ ముఖ్యమంత్రి వాల్మీకుల తీర్మానం గురించి మాట్లాడకపోవటం బాధాకరమని అందుకే వాల్మీకి కుల అభ్యర్థులుగా గెలిసిన అన్నీ పార్టీల ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ఎంపీ,కార్పొరేషన్,జిల్లా చైర్మన్లు అందరూ కలిసి ముఖ్యమంత్రితో మాట్లాడి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తీర్మానాన్ని పార్లమెంట్లో ఆమోదం పొందేలా కృషి చేసి మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి,పార్టీలకు వాల్మీకుల అంశం తెలియంది కాదని,ఇప్పుడు ఎమ్మెల్యే లకు వినతి పత్రాలు ఇవ్వాలసిన అవసరం లేదని ,ఇప్పటికే అన్ని పార్టీలలో గెలిసిన నాయకులందరికి కలిసి,ఫోన్లు చేసి వివరించటం జరిగిందని కుల భాద్యత అంత మీరే తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు.. నరసింహ, ,సీనియర్ నాయకులు శ్రీధర్ (భాచి)లు మాట్లాడుతూ టిడిపి,వైసీపీ ప్రభుత్వాలు వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ చెయ్యాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపినా చిన్న కారణాలు చెప్పి కేంద్ర సంస్థలు వెనక్కు పంపుతున్నాయని,ప్రభుత్వాలు వేసిన అన్ని కమీటీలు వాల్మీకులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,వారికొరిక న్యాయసమైనదని చెప్పినా పాలకులు సమస్యను కేంద్రం దృష్టికి తీసుకొని పోలేకపోతున్నారని,కనుక ఇప్పటికైనా సీఎం గారు వాల్మీకులకు న్యాయం చేయాలని,పాలకులు పలుకకపోతే గెలిసిన నాయకులు రాజీనామాకు సిద్ధపడాలని అలా చేస్తే ప్రభుత్వంపై వత్తిడి పెరుగుతుందని అవైపున నాయకులు ఆలోచన చేసి కులానికి అండగా నిలబడాలని విజ్ఞప్తి చేసారు

జిల్లా అధ్యక్షులు చంద్ర,రాష్ట్ర సహాయకార్యదర్సులు రమేష్,రేనాటి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గంగరాజులు మాట్లాడుతూ ఎన్నికలముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్గారు హామీ ఇచ్చారు కాబట్టి బిజెపి పెద్దలతో మాట్లాడి మాటనిలబెట్టుకోవాలని, కోర్పొరేషన్ కు చైర్మన్ నియమించారు కానీ నిధులు కేటాయించాలని కోరుతూ వీటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి గెలిసిన నాయకులు తీసుకొని వెళ్లి వాల్మీకుల ఆకాంక్షను నెరవేర్చాలని ఈ నెల 17న కలెక్టర్ ఆఫీస్ వరకు జరిగే ర్యాలీలో కులబిడ్డలకు అండగా అధికార,ప్రతిపక్ష ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,ఎంపీ అందరూ పాల్గొనాలని,పాల్గొనకపోతే మీ చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందని,ఈనెల 24న అసెంబ్లీ సమావేశాలు జరుగానున్నాయని 17న జరిగే ర్యాలీలో వాల్మీకుల ఆవేదనను చూసైనా అసెంబ్లీ లో సీఎం స్పందించి కేంద్రాన్ని ఒప్పించి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తీర్మానాన్ని పార్లమెంటులో పెట్టి0చి ఆమోదింప చేస్తారని వాల్మీకుల్లో చిన్న ఆశ ఉందని అన్నారు

**అనంతపూర్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక**

అనంతపూర్ జిల్లా అధ్యక్షులుగా బోయ చంద్ర ప్రధాన కార్యదర్శిగా నారాయణ స్వామి, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రమేష్, విద్యార్థి విభాగం అనంతపూర్ జిల్లాఅధ్యక్షులుగా శేషు గోపాల్, సత్యసాయి జిల్లా విద్యార్థి విభాగంఅధ్యక్షులుగా, రాయదుర్గం నియోజక వర్గ అధ్యక్షులుగా కేశవయ్య.

ఈ కార్యక్రమంలో సత్య సాయి జిల్లా యూత్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు కళ్యాణదుర్గం నియోజక వర్గ ఉపాధ్యక్షులు చిరంజీవి,తాడిమర్రి మండల అధ్యక్షులు రెడ్డప్ప,ధర్మవరం పట్టణ అధ్యక్షులు భాచి లతో పాటు 100మంది కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ: సీఎం చంద్రబాబు

ఎక్కడైనా అవినీతి జరిగితే... గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సీఎం సూచించారు. ఏపీ సీఎం చంద్రబాబును కలిసి అంబులెన్స్ లను విరాళంగా ఇచ్చిన సోనూ సూద్ ప్రముఖ సినీ నటుడు, 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' వ్యవస్థాపకుడు సోనూ సూద్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా సోనూ సూద్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి 4 అంబులెన్స్‌లను అందించారు. సచివాలయంలో మర్యాదపూర్వకంగా తనను కలవడానికి వచ్చిన సోనూసూద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. ఆరోగ్య సంరక్షణలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని... ఈ ఆశయంలో 'సూద్ ఛారిటీ ఫౌండేషన్' భాగస్వామి అయినందుకు కృతజ్ఞతలు అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నటుడు సోనూ సూద్ కు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఇరువురు కాసేపు మాట్లాడుకున్నారు. కాగా, నటుడు సోనూ సూద్ ఏపీ ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చిన అంబులెన్స్‌లు రెగ్యులర్ గా కనిపించే అంబులెన్స్‌ల తరహాలో కాకుండా, ప్రత్యేకంగా తీర్చిదిద్దారు.

# ఎస్సీ వర్గీకరణపై సిఫారసులు రెడీ

తుది నిర్ణయం తీసుకునేందుకు మంగళవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. ఆ తర్వాత అసెంబ్లీలో కూడా చర్చించిన తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

**2011 జనగణన ఆధారంగా..**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై అధ్యయనం కోసం గతేడాది అక్టోబర్‌లో ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేసింది. 2011 జనగణన ఆధారంగా పరిశీలన చేపట్టాని, అరవై రోజుల్లోగా అధ్యయనం పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. బూర్గుల రామకృష్ణారావు భవన్ మొదటి అంతస్తు బి బ్లాక్‌లో కార్యాలయాన్ని కేటాయించింది. కమిషన్‌కు సహకరించేందుకు రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ అదనపు సంచాలకులు ఉమాదేవి, శ్రీధర్‌లను ప్రభుత్వ నియమించింది. నవంబర్ 11న కమిషన్ బాధ్యతలు స్వీకరించింది. అనంతరం క్షేత్రస్థాయిలో అధ్యయనం మొదలుపెట్టింది. రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో బహిరంగ విచారణ కార్యక్రమాలు చేపట్టింది. క్షేత్రస్థాయి పరిశీలన, కులసంఘాలు, ప్రజా సంఘాలతో సమావేశాలు, వినతులు, విజ్ఞాపనల స్వీకరణ తదితరాలు కొనసాగించింది. దీంతో పాటు ఆన్‌లైన్ పద్ధతిలో వినతులు, సలహాలు, సూచనలు, అభ్యంతరాలను కూడా స్వీకరించింది. అన్ని కోణాల్లో పరిశీలన, సమాచార సేకరణతో పాటు ఆన్‌లైన్‌లో వచ్చిన వినతులు, ప్రభుత్వ విభాగాల నుంచి సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక తయారు చేసింది.

## 13న ట్రంప్‌తో ప్రధాని మోదీ భేటీ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ ఈ నెల 13న వాషింగ్టన్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారని సోమవారం అధికారులు తెలిపారు. సాధ్యమైనంత త్వరలో ప్రధాని మోదీ అమెరికా పర్యటన జరిపేందుకు చర్చలు సాగుతున్నాయని విదేశాంగ శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ట్రంప్ రెండోసారి అమెరికా పాలనాపగ్గాలు చేపట్టాక ఇది ప్రధాని మోదీ మొట్టమొదటి అమెరికా పర్యటన కానుంది. ఫ్రాన్సులో రెండు రోజుల పర్యటనను ముగించుకుని ఆయన వాషింగ్టన్ వెళతారని చెబుతున్నారు. ట్రంప్ బాధ్యతలు చేపట్టాక జనవరి 27వ తేదీన ప్రధాని మోదీ ఆయనతో ఫోన్‌లో సంభాషించారు.

# 19 జిల్లాలకు బీజేపీ అధ్యక్షుల నియామకం

**మిగతా జిల్లాలపై కుదరని ఏకాభిప్రాయం!**
**8 జిల్లాలకు వారంలో ప్రకటించే అవకాశం**
**రాష్ట్ర అధ్యక్షుడు ఖరారయ్యాక**
**మిగతా 11 జిల్లాలకు నియామకం**

హైదరాబాద్: బీజేపీ సంస్థాగత ఎన్నికలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు. సంస్థాగతంగా పార్టీని 38 జిల్లాలుగా విభజించగా, సోమవారం 19 జిల్లాలకు మాత్రమే అధ్యక్షులను ప్రకటించారు. ఈ జిల్లాల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల పేర్లను కూడా ప్రకటించారు. అయితే కొన్ని జిల్లాల్లో అధ్యక్షుల పేర్లపై ఏకాభిప్రాయం కుదరలేదని, సామాజిక వర్గాల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా కూర్పు ఇంకా పూర్తిస్థాయిలో సాధ్యం కాలేదని తెలుస్తోంది. ఏకాభిప్రాయం కుదరని కొన్ని జిల్లాల్లో రాష్ట్ర, జిల్లా నాయకత్వాలు ప్రతిపాదించిన పేర్లపై స్థానిక నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్టు పార్టీవర్గాలు చెబుతున్నాయి. కొన్నిచోట్ల స్థానిక ఎంపీలు, ఎమ్మెల్యేలు సైతం జిల్లా అధ్యక్షులుగా ప్రతిపాదించిన వారి విషయంలో అసంతృప్తి వ్యక్తం చేయడంతో నియామకాలు ఆగినట్టుగా తెలిసింది. ఇప్పటివరకు ప్రకటించిన 19 జిల్లాల్లో ఒక్క మహిళకు కూడా అవకాశం దక్కలేదు.

**8 జిల్లాల్లో ఏకాభిప్రాయం దిశగా..**

8 జిల్లాలకు సంబంధించి ఏకాభిప్రాయం కుదిరే దిశగా కసరత్తు జరుగుతోంది. మొత్తం 38 జిల్లాలకు గాను యాభై శాతానికి పైగా అంటే 20కు పైగా జిల్లాలకు అధ్యక్షులను ఎన్నుకుంటేనే రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎన్నిక లేదా నియామకానికి అవకాశం ఉంటుంది. అందువల్ల వారం, పది రోజుల్లో 8 జిల్లాలకు కూడా అధ్యక్షులను ప్రకటిస్తే మొత్తం 27 జిల్లాలకు అధ్యక్షులను నియమించినట్టు అవు తుందని చెబుతున్నారు. రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడు నియమితులయ్యాక మిగిలిన 11 జిల్లాలకు అధ్యక్షులను ఖరారు చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటివరకు ప్రకటించిన 19 జిల్లాలను చూస్తే...రెడ్డి%-%6, ఎస్సీ%-%1, వైశ్య%-%2, బీసీలు%-%10 మంది ఉన్నట్టుగా తేలింది. ఇక త్వరలో ప్రకటించే 8 జిల్లాల్లో ఒకటి మహిళకు, ఆ తర్వాత ఖరారు చేసే 11 జిల్లా ల్లో కూడా మరో రెండు లేదా మూడు జిల్లాలకు మహిళలకు అవకాశం లభించవచ్చునని అంచనా వేస్తున్నారు.

**19 జిల్లాల అధ్యక్షులు వీరే..**

పతంగి బ్రహ్మానంద (ఆదిలాబాద్ జిల్లా), వెంకటేశ్వర్‌గౌడ్ (మంచిర్యాల), శ్రీశైలం ముదిరాజ్ (ఆసిఫాబాద్), దినేష్ కులాచారి (నిజామాబాద్), నీలం చిన్నరాజులు (కామారెడ్డి), రాచకొండ యాదగిరిబాబు (జగిత్యాల), కర్రే సంజీవ్‌రెడ్డి (పెద్దపల్లి), వి.రాధామల్లేష్ గౌడ్ (మెదక్), బుద్ధి శ్రీనివాస్ (మేడ్చల్%-%మల్కాజిగిరి), నాగం వర్షిత్‌రెడ్డి (నల్లగొండ), పి.శ్రీనివాసరెడ్డి (మహబూబ్‌నగర్), దుప్పలి నారాయణ (వనపర్తి), కొలను సంతోష్‌రెడ్డి (హనుమకొండ), గంట రవికుమార్ (వరంగల్), నిశిధర్‌రెడ్డి (భూపాలపల్లి), సౌడ రమేష్ (జనగామ), సిరికొండ బలరాం (ములుగు), గుండగోని భరత్‌గౌడ్ (మహంకాళి సికింద్రాబాద్), లంకాల దీపక్‌రెడ్డి (హైదరాబాద్ సెంట్రల్ జిల్లా) లను అధ్యక్షులుగా బీజేపీ ప్రకటించింది.

# రాజ్‌తరుణ్ భార్య లావణ్యపై హత్యాయత్నం



ఫోన్ ద్వారా చెప్పారు. తాను హీరోగా ఉన్నానని, తన పేరు బయటకు రాకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అతడు అనడంతో లావణ్య అక్కడి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మస్తాన్‌పై కేసు నమోదైంది.

**హార్డ్‌డిస్క్ లో నగ్నవీడియోలు, కాల్ రికార్డింగ్‌లు..**

ఇదిలా ఉండగా... మస్తాన్ సాయి అనేక మంది ఆడవాళ్ల జీవితాలతో ఆడుకుంటున్నాడని, స్నేహం, ప్రేమ, పెళ్లి పేరుతో వారికి వల వేస్తున్నాడని లావణ్యకు తెలిసింది. మరికొందరి ఫోన్లు హ్యాక్ చేసి వారి వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడినట్లు ఆమె దృష్టికి వచ్చింది. అలా సంగ్రహించిన, రికార్డు చేసిన వందలాది నగ్న వీడియోలు, కాల్ రికార్డులను 4 టీబీ సామర్థ్యం కలిగిన హార్డ్‌డిస్క్‌లో మస్తాన్ దాచినట్లు గమనించింది. ఇటీవల మస్తాన్ సాయి ఇంటికి వెళ్లిన ఆమె.. ఆ హార్డ్‌డిస్క్‌ను తన అధీనంలోకి తీసుకుని ఇంటికి తీసుకువచ్చారు. అప్పటి నుంచి ఆ హార్డ్‌డిస్క్ కోసం మస్తాన్ అనేక రకాలుగా లావణ్యపై ఒత్తిడి చేస్తున్నాడు. గత నెల 31న మరికొందరితో కలిసి లావణ్య ఇంటికి వచ్చిన మస్తాన్ ఆమెపై దాడికి యత్నించాడు. టీవీ, సీసీ కెమెరాలు సహా అనేక వస్తువులు ధ్వంసం చేశాడు. తీవ్ర భయాందోళనలకు గురైన ఆమె ఆ రోజు తన స్నేహితురాలి దగ్గర ఆశ్రయం పొంది అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆపై ఆదివారం రాత్రి మరోసారి డ్రగ్స్ మత్తులో లావణ్య ఇంటికి వచ్చిన మస్తాన్ ఆమెతో పాటు ఆమె సోదరుడినీ నిర్బంధించాడు. లావణ్య గొంతు నులిమి హత్యాయత్నం చేసి, ల్యాప్‌టాప్, హార్డ్‌డిస్క్ తదితరాలను బలవంతంగా లాక్కున్నాడు. ఆ సమయంలో అతడి వెంట ఖాజా, మరొకరు కూడా ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మస్తాన్, ఖాజా సహా ముగ్గురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం మస్తాన్‌ను అరెస్టు చేసి జ్యుడీషి యల్ రిమాండ్‌కు తరలించిన పోలీసులు ఖాజాకు నోటీసులు జారీ చేశారు. మస్తాన్ వద్ద ఉన్న బ్యాగ్ నుంచి హార్డ్‌డిస్క్, ల్యాప్‌టాప్ తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. వీటిని విశ్లేషి ంచిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. నార్సింగి పోలీసులకు లావణ్య ఇచ్చిన ఫిర్యాదులో మరో ప్రముఖ హీరో పేరునూ ప్రస్తావించారు.

**నాకు ప్రాణహాని ఉంది: లావణ్య**

మస్తాన్‌సాయి ఇంట్లో నుంచి తెచ్చిన హార్డ్ డిస్క్ కోసం తనను చంపేందుకు ప్రయత్నించారని, తనకు ప్రాణహాని ఉందని లావణ్య అన్నారు. సోమవారం ఆమె నార్సింగి పోలీస్‌స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ, మస్తాన్‌సాయితో పాటు అతని తండ్రి తనను చంపేందుకు చూస్తున్నారని, ఇప్పటికే తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని చెప్పారు. ఇన్ని రోజులు తన వద్ద సరైన సాక్ష్యాధారాలు లేక మిన్నకున్నానని, ఇప్పుడు పూర్తి వివరాలతో మరోమారు పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. ఇప్పుడు కూడా కేసును పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ఆరోపించారు. తాను మస్తాన్‌సాయిపై ఆదివారం ఇచ్చిన ఫిర్యాదుపై స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు పోలీసులు పిలిపించారని, వారు అడిగిన వివరాలను ఇచ్చానని ఆమె వివరించారు.

# 'ఎమ్మెల్యేల అనర్హత'పై 10న తదుపరి విచారణ

**కేటీఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు నిర్ణయం**
**కౌశిక్‌రెడ్డి, వివేకానంద్‌ల పిటిషన్‌కు జత చేసిన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం**
**వీరి పిటిషన్ విచారణ సందర్భంగా ఇటీవల ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు**
**అసెంబ్లీ ముగిసేలోగా నిర్ణయం తీసుకుంటారా? అని ప్రశ్న**

న్యూఢిల్లీ: తెలంగాణలో బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటిస్తూ చర్యలు తీసుకునేలా శాసనసభ స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై.. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహీపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీలపై కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యే హరీశ్‌రావు తదితరులు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. కేటీఆర్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్య రామసుందరం వాదనలు వినిపించగా.. ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలన్న ఈ పిటిషన్ ప్రతిని, ప్రతివాది అయిన తెలంగాణ స్పీకర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీకి అందజేయాలని ధర్మాసనం ఆదేశించింది. బీఆర్ఎస్‌ను వీడిన మరో ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌తో కేటీఆర్ పిటిషన్‌ను జత చేసింది. తదుపరి విచారణను ఈ నెల 10కి వాయిదా వేసింది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్ పై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని కోరుతూ గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద్ పిటిషన్ వేశారు. దీనిపై గత శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జి మాసి ధర్మాసనం..తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకోకుండా ఆలస్యం చేయడాన్ని తప్పుబట్టిన సుప్రీంకోర్టు.. 'తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామంటే ఎంత కాలం? అసెంబ్లీ గడువు ముగిసే దశలో నిర్ణయం తీసుకుంటారా?'అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది.

# కులగణనతోనే ఆ వర్గాలకు న్యాయం

మైనార్టీటలు, ఓబీసీ వర్గాలకు చెందినవారే ఉన్నారు. దేశం మొత్తంలోనూ ఇదే తరహా పరిస్థితి ఉందని నేను నమ్ముతున్నా. దేశంలో ఓబీసీల జనాభా 50శాతానికిపైగా ఉంది. ఇంకా గమనిస్తే అది 55% వరకు ఉండొచ్చు. 16% దళితులు, 9% ఆదివాసీలు, 15% మైనార్టీలు ఉన్నారు.."అని రాహుల్ పేర్కొన్నారు.

**అందరికీ భాగస్వామ్యం అందాలి..**

దేశంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా అందులో అందరికీ భాగస్వామ్యం కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని రాహుల్ పేర్కొన్నారు. "దళితులు, ఆదివాసీ, ఓబీసీ, మైనార్టీటలు ఈ దేశానికి ఆస్తుల వంటివారు. కానీ దేశంలోని ఎలాంటి పెద్ద కార్పొరేట్ సంస్థలను పరిశీలించినా.. అవి దళితులు, ఓబీసీలు, ఆదివాసీలు, మైనార్టీటల యాజమాన్యంలో లేవు. పెద్దపెద్ద మీడియా సంస్థలు ప్రధాని మోదీకి మద్దతిస్తాయి. ప్రతిరోజూ నవ్వు ముఖాన్ని ప్రదర్శిస్తాయి. అలాంటి మీడియా ఎన్నడూ ఈ వర్గాల వారిని పట్టించుకోవడం లేదు. కేంద్రం ఎలాంటి కొత్త అభివృద్ధి నమూనాను ఆవిష్కరించాలని భావించినా.. అది కేవలం కులగణనను ఈ సభలో టేబుల్‌పై ఉంచితేనే సాధ్యమవుతుంది. ఒక్కసారి కులగణన చేస్తేనే దేశంలోని 90శాతం జనాభా సంపద, శక్తి ఉందో తెలుస్తుంది"అని చెప్పారు.

**బీజేపీ ఎంపీలకు**

**అధికారం లేదన్న రాహుల్.. మండిపడ్డ బీజేపీ..**

రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో లోక్‌సభలో అధికార పార్టీ సీట్లను చూపిస్తూ.. "బీజేపీలో ఓబీసీ, దళిత, ఆదివాసీ ఎంపీలు ఉన్నారు. జనాభాలో వారు 50 శాతంగా ఉన్నా వారికి కచ్చితంగా అధికారం మాత్రం లేదు. మీరు అధికారపక్షంలో కూర్చున్నా.. నోరు మెదపలేరు. అదే దేశంలో వా స్తవం"అని వ్యాఖ్యానించారు. దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, ఇతర ఎంపీలు లేచి.. ప్రధాని మోదీ స్వయంగా ఓబీసీ వర్గానికి చెందిన వారని.. మీకు కళ్లు కనిపించడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ప్రసంగాన్ని కొనసాగించిన రాహుల్.. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టినప్పుడే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని, వెంటనే కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రక్రియలో కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించాలని కోరారు. "కులగణనకు ఏఐని వర్తింపజేసినప్పుడు ఆ శక్తిని ఊహించండి. కులగణన నుంచి మనకు లభించే డేటాను ఏఐతో విశ్లేషించినప్పుడు.. ఏఐ తో మనం ఏం చేయగలమో, ఈ దేశంలో సామాజిక విప్లవంతో ఏం చేస్తామో ఊహించండి"అని రాహుల్ పేర్కొన్నారు.

**ఆ హల్వా ఎవరికి తినిపించారో!**

ఇటీవలి బడ్జెట్ సెషన్ సందర్భంగా హల్వా తయారీకి సంబంధించిన ఫొటో అంశాన్ని రాహుల్ గుర్తు చేశారు. "గత సెషన్‌లో హల్వా తయారు చేసే ఫొటో గుర్తుండే ఉంటుంది. ఈసారి ఆ ఫొటోనే బయటికి రాలేదు. హల్వా తినిపించారు. కానీ ఎవరికి తినిపించారో చూపించలేదు"అని రాహుల్ ఎద్దేవా చేశారు.

# లక్కిరెడ్డిపల్లె జెడ్ పి టి సి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డెయ్య ఇంటిపై, కుటుంభంపై దాడి అమానుషం, సిగ్గుమాలిన చర్య,

**బిసిలకు రక్షణ చట్టం తెస్తామనిచెప్పి.. బిసిల పైనే భౌతిక దాడులకు పాల్పడడం దారుణం.**

**నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలి...**

**లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లి లో జెడ్ పి టి సి రమాదేవి ,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3

లక్కిరెడ్డిపల్లె జెడ్ పి టి సి రమాదేవి, మాజీ ఎంపిపి రెడ్డెయ్య ఇంటిపై, కుటుంభంపైన దాడి చేయడం అమానుషం, సిగ్గుమాలిన చర్య అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.లక్కిరెడ్డిపల్లి మండలం జాండ్రపల్లి లో సోమవారం జెడ్ పి టి సి రమాదేవి ,మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించారు.ఇంటిలో ధ్వంసం అయిన వస్తువులను, కాల్చివేసిన బుల్లెట్ బైక్ ను పరిశీలించారు. బాధిత కుటుంభానికి తోడుగా ఉంటామని, భయపడాల్సిన పని లేదని ఆయన భరోసా నిచ్చారు.ఈ సందర్భంగా మీడియాతో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బిసి నాయకుడు అంపాబత్తిన రెడ్డెయ్య సుమారు 15 ఏళ్ళు సర్పంచ్ గా,ఐదేళ్ల క్రితం ఎంపీపీగా, ప్రస్తుతం వారి సతీమణి రమాదేవి జెడ్ పి టిసి గా కొనసాగుతు న్నారన్నారు. వారి గ్రామంలో ప్రభుత్వం కేటాయించే నిధులతో పాటు కొంత నిధులు కలిపి గ్రామాబివృద్దికి పరితపిస్తున్న వ్యక్తి మాజీ ఎంపిపి రెడ్డేయ్య అని అన్నారు. బీసీల రక్షణ చట్టం తెస్తామన్న కూటమినాయకుల మాటలు ఏమయ్యాయి? ఇది భక్షక చట్టం కాదా? అని ఆయన ప్రశ్నించారు. అధికారం ఉంది కదా అని రాజకీయాలతో, ద్వేషాలుతో ఇళ్లలోకి చొరబడి మహిళలుపైన దాడులు చేసి భీభత్సం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ పాలనలో సామాన్యులకు రక్షణ లేదు,పసిపిల్లలకు రక్షణ లేదు, మహిళలు రోడ్డుపైకి వచ్చే పరిస్థితి లేదు, వందల వేల మంది మహిళలు అదృశ్యమవుతున్నారన్నారు.ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారన్నారు.ఈ నియోజక వర్గాన్ని గతంలో తాము ప్రశాంతంగా తీర్చి దిద్దివున్నామన్నారు.ఈ రోజు 4లక్షల జనాభా కలిగిన నియోజకవర్గంలో ప్రజల ఆత్మస్థైర్యం దెబ్బతినేవిధంగా కొంతమందిప్రవర్తిస్తు న్నారన్నారు. నలభై,యాభై మంది తాగుబోతులు, గంజాయి త్రాగే వారు అరాచకాలు చేస్తుంటే చూస్తూ ఊరుకుంటామా అని ఆయన హెచ్చరించారు. నియోజక వర్గ ప్రజల ఆత్మ స్థైర్యాన్ని దెబ్బతెస్తుంటే చేతులు కట్టుకుని ఉండమన్నారు. ఇటువంటి దౌర్జన్యాలకు పాల్పడుతున్న వారిని గుర్తిస్తామని, ఇది మంచి పద్ధతి కాదు మంచిగా ఆలోచించుకోండని ఆయన దౌర్జన్యాలకు,అక్రమాలకు పాల్పడుతున్నవారిని హెచ్చరించారు.మహిళలపై దాడికి పాల్పడి, గ్రామంలో అలజడి సృష్టించిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి. ఇటువంటి సంఘటనలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు దృష్టి పెట్టాలన్నారు.బిసి బిడ్డ, సుదీర్ఘ రాజకీయాలలో ఉన్న అంపాబత్తిన రెడ్డెయ్య ఇంట్లోకి అక్రమంగా, దౌర్జన్యంగా ప్రవేశించి ఇంట్లోని సామానులను , అద్దాలను ధ్వంసం చేయడమే కాకుండా 80 సంవత్సరాల వయస్సు ఉన్న వారి తల్లిపైన, గర్భవతి అయిన వారి కోడలి పైన దాడి చేసారే మీకు సిగ్గుందా? అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి తాత్కాలిక రాజకీయాలతో మీరు ఏదైనా మీరు లబ్ది పొందవచ్చునో ఏమో కానీ, ఇది సిగ్గుమాలిన చర్య అని అన్నారు.ఈ సంఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్ పి తో కూడా మాట్లాడి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరామన్నారు.గాలివీడులో దాడి జరగకపోయినా దాడిలా చిత్రీకరించి నానా రభస చేశారని, అందుకోసం ప్రత్యేక విమానంలో వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ రోజు బిసి బిడ్డ కోసం నోరు తెరవరా అని ఆయన ప్రశ్నించారు.ఇదా మీరు బిసి లకు రక్షణ చట్టం తెస్తామన్నది అని అన్నారు.మేము ప్రజలకు సేవ చేయాలన్న దృక్పధంతో ఉన్నామన్నారు.మీ బెదిరింపులకు, దౌర్జన్యాలకుతాటాకు చప్పుళ్లకు ఆదరం.. బెదరం..ఇంకా రాటుదేలుతామని, తమ పార్టీ కార్యకర్తలు,నాయకులకు ఎల్లవేళలా తోడుగా,అండగా నిలుస్తామన్నారు. పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే తమ ఆలోచనలును మార్చుకోవాల్సి వస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన వ్యవస్థలు మీ చెంత ఉన్నాయి.. మారుమూల అడవిలో ఏ సంఘటన జరిగినా దోషులను అరెస్ట్ చేసే యంత్రాంగం మీ దగ్గర ఉందన్నారు.మంకీ క్యాపులు పెట్టుకొని దాడికి పాల్పడిన వారిని పట్టుకోవడం పోలీసులకు పెద్ద పనేమి కాదని సూచించారు. వారిని అరెస్ట్ చేయకపోతే ప్రజల నైతిక స్థైర్యం కాదు..పోలీసుల నైతిక స్థైర్యం దెబ్బతింటుందన్నారు. ఈ సంఘటనపై జిల్లా అధికారులు, నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిజిపి లు చిత్తశుద్దితో ఆలోచనలు చేసి నిందితులను అరెస్ట్ చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

# బీసీలపై దాడులు అమానుషం

**ప్రశ్నించే దాడులు చేస్తారా ఇదెక్కడి న్యాయం?**

**మీరు ఆనాడు చెప్పిన హామీలే కదా మేము ఈరోజు అడుగుతున్నది**

**సూపర్ సిక్స్ చెప్పి బడుగు బలహీన వర్గాల ఓట్లతో గద్దెనెక్కి మరియు వారి మీదనే దాడులు చేస్తారా**

**బీసీల చట్టం అన్నారు బాబు చట్టం అంటే ఏమిటి బీసీలమీద దాడులు చేయడమా**

**రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**




రాయచోటి: ఫిబ్రవరి 3లిజనసముద్రంబీసీలపై దాడులు చేయడం అమానుషం మేము బలహీనవర్గాలమని మా మీద దాడులు చేస్తారా అని రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలంలో జడ్పిటిసి అంబాబత్తిన రమాదేవి మహిళ అయినటువంటి వారి ఇంటిపై రాత్రివేళ ఎవరూ లేని వేళలో 20 నుంచి 30 మంది అల్లరి ముఖాలు, వారిముఖాలకు మాస్కులు కట్టుకొని వెళ్లి మాజీ సర్పంచ్ రెడ్డయ్య వారి కుమారుని చంపాలని ఉద్దేశంతో వారి ఇంటి పైకి వెళ్లారు రమాదేవి వారి కోడలిపై రౌడీలు కట్టలు రాడ్లు మరియు మరణాయుధాలతో వెళ్లి వారిని కొట్టి వాళ్లనుదుర్భాషలాడుతూ వాళ్ళ ఇంటిలోని ఫర్నిచర్ ని ఇంటి బయట ఉన్న వాహనాలను ధ్వంసం చేయడం దారుణం ఇలా చేస్తే దీన్ని అభివృద్ధి అంటారా అయ్యా మీరు అభివృద్ధి చేయాలంటే చేయండి లేకపోతే చేయలేమని ప్రజలకు దండం పెట్టుకోండి అంతేగాని అడుగుతే వారిని అడీగిన వారి మీద భౌతిక దాడులు చేస్తూ వారి మీద తిరగా తప్పుడు కేసులు పెట్టించి భయభ్రాంతులకు గురి చేయడమో ఇది రాజకీయం అనుకోదు మిమ్మల్ని నిజంగా ప్రజల మెచ్చుకోవాలి అంటే మీరు చెప్పిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చండి నిర్వహించకపోగా అడిగిన గొంతుల పైన దాడులు చేయడం ఇది నాయకుడు లక్షణాలు కావు నాయకుడంటే మీసాలు తిప్పడం తొడలు కొట్టడం ఎదుటివారి మీద దాడి చేయడం వారి మీద తప్పుడు కేసులు పెట్టించడం దీని నాయకుడు లక్షణం కాదు నాయకుడు అంటే ప్రజలకు మంచి చేయడం వారు ఏదైనా సహాయం అని వచ్చినప్పుడు వారికి సాయం చేయడం మనలను ఎన్నుకున్న నియోజకవర్గానికి మనం ఏదైనా అభివృద్ధి చేసి చూపించడం ఇది నాయకుడి లక్షణం రాష్ట్రంలో 53% ఉన్న బీసీలు వారి ఓట్లతో గద్దెలకి తిరిగి వారిపైనే దాడులు చేయడం దారుణం మీరు బడుగు బలహీన వర్గాల పైన దాడులు చేస్తారు బీసీల పైన మహిళల పైన దాడులు చేస్తారు ఎందుకంటే బీసీలు బలహీనులు కాబట్టి దీన్ని అభివృద్ధి అనరు రాచరిక పాలన అంటారు అంటే అరాచకం చేసి రాష్ట్రాన్ని భయభ్రాంతులకు గురిచేసి పరిపాలన సాగించామనుకోవడం ఇది మూర?తపు ఆలోచన మేము అడుగుతున్నది ఏంటి మీరు మీ నోటితో ఆరోజు చెప్పిన హామీలనే కదా మరి మీరు ఈరోజు చేస్తున్నది ఏంటి అడిగిన వారి పైన దాడులు చేయడమా మొన్న సంబేపల్లి మండలానికి ముఖ్యమంత్రి గారు వచ్చి వెళ్లే దానికి సుమారు 10 కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు అయినది మరి ఆ 10 కోట్ల రూపాయలు రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి ఇచ్చి ఉంటే మేము సంతోషించే వాళ్ళము అంత దూరం నుంచి వచ్చి పించినిల కార్యక్రమాలు ఇంత దూరం పెట్టాల్సిన అవసరం ఏమి వచ్చినది వైయస్సార్ ప్రభుత్వంలో వాలంటీర్లు వెళ్లి ఇంటి దగ్గరికి పింఛన్లు ఇచ్చేవాళ్ళు. మరి ఈరోజు అదేదో ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా మీరే పించినిలు ఇచ్చినట్టు ఫీల్ అయిపోయి ఏం ఎల్ ఏ, మంత్రులు, ముఖ్యమంత్రులు పింఛన్ కార్యక్రమాలు పెట్టడం ఏమిటి ముఖ్యమంత్రి గారు రాయచోటి విచ్చేస్తుంటే రాయచోటి నియోజకవర్గం అందరూ గంపడాశలతో ఎదురు చూశారు దేని కోసమో తెలుసా మా రాయచోటి నియోజవర్గం జిల్లా అయి మూడు సంవత్సరాలు అయినది ఇంతవరకు పర్మినెంట్ బిల్డింగులు లేవు ఇతర అవసరాలు కోసం కట్టిన బిల్లింగ్ లోనే ఈరోజు కలెక్టర్ ఆఫీస్ అయితేనేమి ఎస్ పీ,ఆఫీస్ అయితేనేమి మిగతా కొన్ని కార్యాలయాన్ని ఆ విధంగానే వాడుకుంటున్నాం ఈరోజు రాయచోటికి ముఖ్యమంత్రి గారు వస్తున్నారు ఆనాడు వైయస్సార్ ప్రభుత్వంలో రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అయినటువంటి గడికోట శ్రీకాంత్ రెడ్డి గారు కలెక్టర్ ఆఫీస్ కొరకు ఎస్పీ ఆఫీసుల కొరకు కలెక్టర్ బంగ్లాల కొరకు మరియు ఇతర ఆఫీసుల కొరకు స్థలాలు కేటాయించి ఉన్నారు ఆ కేటాయించిన స్థలంలో పెర్మనెంట్ బిల్డింగ్ ఎమన్నా శాంక్షన్ చేస్తారేమో అని మరియు రాయచోటికి మరికొంత అభివృద్ధికి దోహద పడతారేమోనని రాయచోటి వాసులో గంపడాశలతో ఎదురుచూశారు అవన్నీ పక్కనపెట్టి ఒక విద్యార్థి రాయచోటికి మెడికల్ కాలేజీ ప్రకటించండి అడిగినందుకే అతని మీద పోలీసు వారు జులుం చూపించి అతని అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారు అతని పైన కేసులు పెట్టారు ఇది ఎంతవరకు న్యాయం న్యాయం అడిగితే అభివృద్ధి అడిగితే దాడులు చేస్తారా మరొక విషయం మీరు మీ ప్రభుత్వం గద్దెనెక్కడానికి బీసీలు 53% ఎస్సీ ఎస్టీలు కాపులు 40% మీకు సపోర్ట్ గా నిలిచాయి వారి ఓట్లతో మీరు గద్దెరెక్కి వారిని వారిపై దాడులు చేస్తూ వారిపై తప్పుడు కేసులు భరిస్తూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు ఇదేనా పరిపాలన అంటే బీసీల కోసం ప్రత్యేక చట్టాలు తెస్తామని చెప్పి బీసీలనే చంపాలని కొట్టి భయపెట్టించాలని భయభ్రాంతులకు గురిచేయాలని వారి గొంతును నొక్కాలని చూస్తున్నారు ఇదేనా బీసీలకు ఇచ్చే ఆంధ్ర రాష్ట్రంలో మర్యాద.... 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉన్నవాళ్ళకు సీఎం సభలో జరిగిన ఘోర అవమానంసాయం చేసునులనే కాళ్లతో తండడం ఇదేనా రాజకీయంరాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, కాపులకు తెలుగుదేశం ప్రభుత్వంలో మర్యాద లేదురాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పుట్టినప్పుడు నుంచి సుగవాసి పాలకొండ్రాయుడు గారి కుటుంబం తెలుగుదేశానికి అండగా నిలిచింది మరీ అటువంటి కుటుంబానికి ముఖ్యమంత్రి సభలో మీరు ఏమన్నా మర్యాద ఇచ్చారా కనీసం సభ వద్దకు పిలిచారా రాయచోటి నియోజకవర్గల్లో 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ వచ్చినది పాలకొండ్రారాయిడు నిన్న జరిగిన 2024 ఎలక్షన్ కూడా పాలకొండరాయుడు గారిని చూసి ఇక్కడ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశారు పాలకొండరాయుడు మొదటినుంచి 70 నుంచి 80000 పైచిలుకు ఓట్లను తెలుగుదేశం పార్టీకి కాపాడుకుంటూ వస్తున్నాడు మరి ఈరోజు వారి కుటుంబనికి ఎంతమటుకు మీరు మర్యాద ఇచ్చారు ఇది మీరు చూపే సభ్యత సంస్కారం మర్యాద దీన్ని మళ్లీ మీరు గొప్పలుగా చెప్పుకోవడం ఇదే మీ రాజకీయం మీరు రాష్ట్రంలో ఎంత మంది మీద కేసులు పెడతా దాడులు చేస్తారు వారికి ఆస్తులు నష్టపరుస్తారు వీలైతే కొట్టి కాళ్లు చేతులు విరగగొడతారు అంతే కదా మరి ప్రాణమైతే తీయరు కదా అలా కొట్టి మీరు మీ రాజకీయ ఉనికిని కాపాడుకుంటారు ఇంతేనా దీన్నేనా రాజకీయం అంటారు రాజకీయం అంటే పదిమంది మెచ్చుకుండేలా అభివృద్ధి చేసి చూపించడం పదిమందికి సాయం చేయడం మీరు మమ్మల్ని ఎంత హింస పెట్టిన మేము వైయస్సార్ పార్టీని జెండాను వదిలేదే లేదు అనే విజయభాస్కర్ ధోజమెత్తారు ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం బీసీ అధ్యక్షులు నాగరాజు యాదవ్, జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ సుగవాసి శ్యాం కుమార్ పాల్గొన్నారు...

# మాదిగల ర్యాలీని జయప్రదం చేయండి: మాచర్ల రూబెన్ మాదిగ.

జనసముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 3.

ఈనెల ఏడో తారీఖున హైదరాబాదులో జరగబోయే వేల గొంతులు, లక్ష డప్పులు కార్యక్రమానికి మాచర్ల నియోజకవర్గం నుండి వేలమంది తరలి రావాలని, మాచర్ల మండల ఇన్చార్జి మాచర్ల రూబెన్ మాదిగ పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ జరుగుతున్న తరుణంలో మాదిగలు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో ముందుకెళ్లడానికి, మాదిగల ఐక్యమత్యాన్ని ఈ సమాజానికి చూపించటానికి ఇది ఒక మంచి కార్యక్రమం అని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా మాదిగ పల్లెలో గోడపత్రికలను మాచర్ల నియోజకవర్గం సీనియర్ నాయకులు మాచర్ల డానియల్ మాదిగ, మరియు రూబేను మాదిగల లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల పట్టణ అధ్యక్షుడు బొల్లెద్దుల మరియా బాబు మాదిగ, మరియు మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్ మాచర్ల పట్టణ అధ్యక్షులు మాచర్ల హరీష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేయాలని, మాదిగలను కూడగట్టాలని హైదరాబాద్ తరలించడానికి కావలసిన ఏ చిన్న మౌలిక వసతులను కూడా వదులుకోవద్దని వారు కోరారు. ఈ కార్యక్రమానికి మాదిగ పల్లెలోని యువకులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పవన్ మాదిగ, తీగల కోటి మాదిగ, తీగల శ్రీను మాదిగ, మాచర్ల జ్యోతి మాదిగ, బుడిగ శేషు మాదిగ, సిద్ధల ప్రభు మాదిగ, నిఖిల్ మాదిగ, అఖిల్ మాదిగ, మాచర్ల సుధీర్ మాదిగ, గుండెపోగు సురేష్ మాదిగ, మాచర్ల తేజ మాదిగ, రవి, ప్రసాద్ మాదిగ పాల్గొన్నారు.





# ఈ రొడ్డుని ఎవరు పట్టించుకోరు రోడ్డంతా గతుకులు

# గత 8సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జనసముద్రం న్యూస్,వేపగుంట,విశాఖపట్నం,ఫిబ్రవరి3,

వేపగుంట నుంచి పినగాడి జంక్షన్ కు యెల్లె మార్గం అంత గతుకులు గోతులతో వుంది అని ఈ ప్రాంతం వైపుగా నిత్యం రాక పోకాలు సాగించే వాహనదారులు చెబుతున్నారు,, ఈ రహదారి గోతులతో నిండి పోయివుందని ఈ రహదారి తాము ప్రయాణించడం వలెన నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నాం అని చెబుతున్నారు,,2014 కి ముందు ఈ రహదారి నీ మరమ్మత్తులు చేసి రోడ్డు వేశారని తరువాత ఎవరు ఈ రొడ్డును పట్టించుకోలేదని ఈ ప్రాంత ప్రజలు చెబుతున్నారు,,ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డుని మరమ్మత్తులు చేసి రోడ్డు వేయాలని ఈ రహదారి పై నిత్యం రాకపోకలు సాగించే పలువురు ప్రయాణికులు చెబుతున్నారు,,




# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు

లక్కిరెడ్డి పల్లె జనసముద్రం ఫిబ్రవరి 3

లక్కిరెడ్డిపల్లి మండలంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ఏర్పాటు చేయడమైనది నూరు శాతం ప్రకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు మాత్రమే ఇక్కడ అమ్మడం జరుగుతుంది ఈ కూరగాయలు తినడం వల్ల మన ఆరోగ్యం అలాగే బీపీ షుగర్ ఎటువంటి రోగాలు రాకుండా మనము కాపాడుకోవచ్చు,ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఏర్పాటు చేయడం జరిగింది ఈ స్టాల్లో కూరగాయలు ఆకుకూరలు, దుంప జాతులు తీగజాతి కూరగాయలు అన్నీ కూడాఉంటాయి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది లక్కిరెడ్డిపల్లి మండలంలో పనిచేసే క్యాడర్స్ మరియు రైతుల పొలాలలో నూరుశాతం తన పొలంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నది ఆమె పొలంలో పండించిన కూరగాయలే కాకుండా ఈ గ్రామానికి సంబంధించిన రైతులు గాని ఇక్కడ పనిచేసే క్యాడర్స్ గాని వాళ్ళ పొలాల్లో పండే కూరగాయలన్నీ కూడా సేకరించి ఇక్కడ స్టాల్ గా ఏర్పాటు చేయడం జరిగింది, మండలానికి సంబంధించిన ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మోడల్ మేకర్ సరస్వతి మండల యూనిట్ ఇన్చార్జిలు గంగిరెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,షాహీరు భాష,లక్ష్మీదేవి, నాగమణి, ఐసిఆర్పిలు రైతులు హాజరు కావడం జరిగింది.



# ఉల్లాస్ పై దృష్టి సారించండి

లక్కిరెడ్డిపల్లె జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3 ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు,ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్మన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలని ఎంపీడీవో రెడ్డన్న పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఉల్లాస్ వయోజన విద్యా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సాయంత్రం అంగన్వాడీ భవనాల్లో తరగతులు నిర్వహించాలని,ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్రటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు.మండలాల వారీగా అక్షరాస్యతా లక్ష్యాలను నిర్దేశించి, అంగన్వాడీ, సామాజిక భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణను ఇవ్వాలని కోరారు. మండలస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు.వీఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు. వాలంటీర్ టీచర్లు, ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకు నేవారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం నిరంజన్ సిసిఎస్ యానిమేటర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.



## పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం

## కడప బాలోత్సవం లో సత్తా చాటిన గ్లోబల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

లక్కిరెడ్డిపల్లె జనసముద్రంన్యూస్ ఫిబ్రవరి 3పిల్లల్లో ప్రతిభను వెలికితీసేందుకు బాలోత్సవం తోడ్పడుతుందని గ్లోబల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ దాక్షాయిని అన్నారు.ఫిబ్రవరి 1,2 వ తారీఖులలో కడప నగరం మరియాపురం సెయింట్ జోసెఫ్ హై స్కూల్లో నిర్వహించినటువంటి కడప బాలోత్సవం కార్యక్రమంలో గ్లోబల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలోత్సవ కార్యక్రమాల విస్తరణకు అందరూ సహకరించాలన్నారు.ప్రతీ రోజు విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాలతోపాటు గ్రంథాలయాల్లో పుస్తకాలు అధ్యయనం చేయాలన్నారు. ఈ సందర్భంగా బి హనీష్ (3వ తరగతి) కథలు చెప్పడంలో ద్వితీయ బహుమతి,శరత్ కుమార్ (4వ తరగతి) తృతీయ బహుమతి మట్టి బొమ్మను తయారు చేయడం, శిర్షిక (4వ తరగతి) ద్వితీయ బహుమతి ఫాన్సీ డ్రస్ విభాగంలో, మరియు నందకిషోర్ జోష్మిత బృందానికి జానపద నృత్యంలో ప్రోత్సాహక బహుమతులు లభించినట్లు కరస్పాండెంట్ తెలిపారు.

# మాజీ ఎంపీపీ వైసిపి నాయకుడు అంపబతుని రెడ్డయ్య నుండి మాకు రక్షణ కల్పించండి

### మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి బీసీల గురించి మాట్లాడటం సిగ్గుచేటు: సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకుడు ఎం.అంకన్న



లక్కిరెడ్డి పల్లె జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3

లక్కిరెడ్డిపల్లి మండలం మాజీ ఎంపీపీ వైసిపి నాయకుడు రెడ్డయ్య నుండి తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దాడులు తన ఇంటి పై దాడి చేస్తే, దానికి కారణం మేమే అంటూ నా తండ్రి అయిన పెద్ద అంకన్న పై అంపాబత్తిన రెడ్డయ్య విచక్షణ రహితంగా దాడి చేశాడని చంపుతాను అంటూ బెదిరించడం చాలా సిగ్గుచేటని వెంటనే అతని పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా బాధ్యుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు.సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అంకన్న కుటుంబం ఏ రోజు కూడా రాజకీయాలు చేయలేదని, ఏ ఘర్షణలో కూడా తాను కానీ తన కుటుంబం కానీ పోయినటువంటి పరిస్థితులు లేవని,ఎవరు గుర్తు తెలియని దుండగులు వచ్చి రెడ్డయ్య ఇంటి పైన దాడి చేస్తే, మా నాన్న ఏదో జరుగుతుందని రెడ్డయ్య ఇంటి దగ్గరికి వెళ్ళగా అక్కడే ఉన్న రెడ్డయ్య నా తండ్రిని ఈ గొడవకు కారణం నీ కొడుకే అంటూ పెద్ద కర్ర తీసుకొని నా తండ్రి పై ఇష్టమొచ్చినట్లుగా విచక్షణ రహితంగా దాడి చేసి చంపుతానని బెదిరించడం చాలా హేయమైన చర్యని ఆయన వాపోయారు. అధికారంలో ఉండగా రెడ్డయ్య అనేక అక్రమాలు చేస్తూ, భూకబ్జాలు చేస్తూ దొంగ కరెంటు లాక్కొని ప్రభుత్వాన్ని లూటీ చేసే విధంగా మోసాలు చేసేవాడని , బయట కూడా అతనికి అనేక మంది శత్రువులు ఉండొచ్చని కానీ దాడి చేసిన వారిని వదిలేసి నా కుటుంబం పైకి రావడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి మేము బీసీల గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని, తోటి బీసీ వాని అయిన ఆ తండ్రి పై దాడి చేస్తే రెడ్డయ్య చేసినది మంచిది కాదని ఎందుకు ఖండించవని వారు ప్రశ్నించారు.సోమవారం మా తల్లి రెడ్డయ్య సతీమణులు జడ్పీటిసి రమాదేవి,లక్ష్మీదేవిలు స్వయానా వారి నెంబర్ నుండి ఫోన్ చేసి నా తల్లిని నా భార్యను పత్రికలో రాయలేని విధంగా అసభ్య పదజాలంతో తిడుతూ చంపుతామని బెదిరించారని వెంటనే వైసీపీ నాయకుడు అయిన రెడ్డయ్య పై అటెంప్ట్ మర్డర్ కేసు నమోదు చేసి అతని నుండి వారి కుటుంబ సభ్యులు నుండి నాకు నా కుటుంబానికి రక్షణ కల్పించాలని లక్కిరెడ్డిపల్లి మండల ఎస్సై, మరియు డిప్యూటీ తాహసిల్దార్ కు కలిసి వినతి పత్రం సమర్పించారు.



## పద్మభూషణ్ అవార్డు గ్రహీత బాలకృష్ణకు అభినందనలు : బాలకృష్ణ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల చెన్నయ్య.

జన సముద్రం న్యూస్ మాచర్ల ఫిబ్రవరి 3.సినీ నటుడు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు పద్మభూషణ్ అవార్డు సందర్భంగా బాలకృష్ణ అసోసియేషన్ ప్రెసిడెంట్ గాజుల చెన్నయ్య ఆధ్వర్యంలో రామా టాకీస్ థియేటర్ లో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గాజులు చెన్నయ్య మాట్లాడుతూ రాజకీయంగా 3సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంతోపాటు, 50 ఏళ్లపాటు సినీ రంగంలో సాటిలేని హీరోగా తెలుగు ప్రజల హృదయాలలో నందమూరి బాలకృష్ణ నిలిచారన్నారు. బాలకృష్ణ మనసున్న నాయకుడని, బసవతారక క్యాన్సర్ వైద్యశాలను నడిపిస్తూ ఎందరో ప్రాణాలను నిలిపిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన నటించిన వీర సింహారెడ్డి, నేలకొండ, భగవత్ కేసరి, ఢాకు మహారాజ్ వంటి వరుస సినిమా హిట్లతో సినిమాకు 100 కోట్లకు పైగా కలెక్షన్లు కురిపించిన హీరో బాలకృష్ణ అన్నారు. ఆయన నటన అద్భుతమని, ప్రతిభను గుర్తించి పద్మభూషణ్ అవార్డు మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రామా టాకీస్ థియేటర్ నిర్వాహకులు షేక్ జానీ, సీనియర్ నాయకులు షేక్ అన్వర్, అసోసియేషన్ సభ్యులు షేక్ అబ్దుల్లా, షేక్ ఫరీద్, పలస వెంకన్న బాబు, షేక్ ఖలీల్, షేక్ నాగూర్ వలి, గొడుగు శ్రీను, గురు లింగం, ఉప్పుతోళ్ల అంజి, విజయ్, బంగారి, నాగరాజు, మనికంఠ, షేక్ హుస్సేన్, షేక్ బాజీ, సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ మరియు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగభూషణం



రాయచోటి, ఫిబ్రవరి 3, జనసముద్రం

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ మరియు పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టరేట్ పరిపాలన అధికారి నాగభూషణం సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు... జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు 2025 - 26 సంవత్సరానికి సంబంధించి అన్నమయ్య జిల్లాలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్ పరిపాలన అధికారి అధ్యక్షతన ఇంటర్మీడియట్ విద్య, ఏపీఎస్ఆర్టీసీ, పోలీస్, వైద్య, విద్యుత్, తపాలా తదితర శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి ఎం.కృష్ణయ్య.. జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల గురించి వివరించారు. జిల్లాలో ఈనెల 10 నుంచి 19 వరకు 63 పరీక్ష కేంద్రాలలో జనరల్ మరియు ఒకేషనల్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 49 పరీక్ష కేంద్రాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలో మొత్తం 28602 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయబోతున్నారని... వీరిలో మొదటి సంవత్సరం 14855 మంది, రెండవ సంవత్సరం 13747 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ప్రాక్టికల్స్ కు 8476 మంది జనరల్ విద్యార్థులు, 2156 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలకు సంబంధించి 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లను నియమించినట్లు పేర్కొన్నారు.అనంతరం ఏఓ మాట్లాడుతూ.... పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలన్నారు. కాపీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు గంట ముందు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ వారు బస్సులను నడపాలన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరా లో అంతరాయం లేకుండా చూసుకోవాలని ఆ శాఖ వారిని ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. పరీక్షా అనంతరం జవాబు పత్రాలను తగిన విధంగా స్పీడ్ పోస్ట్ ద్వారా తీసుకువెళ్లేందుకు తదుపరి చర్యలు తీసుకోవాలని పోస్టల్ శాఖ అధికారులకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై తగు సూచనలు జారీ చేశారు.ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య, పోలీసు, వైద్య, ఎస్పీడీసీఎల్, ఆర్టీసీ, తపాలా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### బద్వేల్ లో పర్యటించిన కె . యు.డి.ఏ చైర్మన్ ముక్కా.రూపానంద రెడ్డి



ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం :న్యూస్ ఫిబ్రవరి, 03

ఉమ్మడి కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి తో కలిసి పర్యటించిన కె . యు.డి.ఏ.చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పర్యటనలో కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి సంబంధించిన స్థలాన్ని పరిశీలించిన ముక్కా. రూపానంద రెడ్డి మరియు బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి బద్వేల్ శివారు ప్రాంతం నందు కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి కేటాయించిన 30.42 ఎకరాల స్థలాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ప్లాట్లను అందుబాటులోకి సత్వరమే ప్రయత్నం చేస్తున్నామని హామీ ఇచ్చిన ముక్కా. రూపానంద రెడ్డి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా ఈ సంస్థను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి తన వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపిన ముక్కారూపానంద రెడ్డి కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి లోబడి ఉన్న ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చిన ముక్కా రూపానంద రెడ్డి

## ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం...జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



రాయచోటి, ఫిబ్రవరి 03, జనసముద్రం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించబడుతుందని, పిల్లలు మరియు కిశోర బాలలకు (ఒక సంవత్సరం నుండి 18 సంవత్సరాల వయసు గల పిల్లలకు) ఉచితంగా ఆల్బెండజోల్ మాత్ర పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా అన్ని అంగన్వాడీలు, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్ర పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నులిపురుగుల సంక్రమణను సులభంగా నిర్మూలించవచ్చని పేర్కొన్నారు ఈ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులందరూ వారి పిల్లలకు మాత్రలను అదేవిధంగా చేసి, కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, ఎస్ డి సి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ, మరియు ఆ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు





## శ్రీ పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు స్వామి వార్ల విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 3, వెల్దుర్తి.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో ఈనెల 7వ తేదీన శ్రీ పోలేరమ్మ అమ్మవారు, పోతురాజు విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం కలదు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. కావున అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివార్ల తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని మనవి.

# ఆర్. కృష్ణయ్య కు రాజ్యసభ పదవి రావడం పై హర్షం



జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 3.బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు జాతీయ నాయకులు బిసి ఉద్యమ నేత బీసీల గుండె చప్పుడు ఆర్ కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యుల పదవి రావడంపై సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు బిసి,దళిత బహుజన ప్రజా సంఘాల నాయకులతో కలిసి బీసీ సంక్షేమ సంఘం మాచర్ల నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కొరదల జ్యోతి హర్షం తెలిపారు. జ్యోతి మాట్లాడుతూ ఈ దేశంలో బీసీలకు అందించిన సేవలను గుర్తించి భారతీయ జనతా పార్టీ పెద్దలు ఆర్. కృష్ణయ్యకు రాజ్యసభ సభ్యుల పదవి ఇవ్వడం పట్ల బీసీలంత గర్వించదగ్గ విషయమని కృష్ణయ్యకు రాజ్యసభ పదవి ఇవ్వడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్రహెూం శాఖ మంత్రి అమిత్ షా కు భారతీయ జనతా పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులురాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ బీసీ ఉద్యమ నాయకుడిగా అనేక పోరాటాలు చేసి జాతీయ స్థాయికి ఎదిగి ఎమ్మెల్యేగా గెలిచి రాజ్యసభ పదవులు చేపట్టటం ఆయన పట్టుదల కృషికి నిదర్శనమని బీసీ గళాన్ని రాజ్యసభలో వినిపించి బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేయాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ బీసీల ఐక్యత కోసం ఉద్యమించిన నాయకుడు ఆర్ కృష్ణయ్య అని రాజ్యసభ పదవి చేపట్టటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలోబీసీ నాయకులు దేరంగుల శ్రీరాములు, దేరంగుల రమణ, దేరంగుల చిన్ని, ఉప్పుతోళ్ల ఉషారాణి దళిత నాయకులు నాగేండ్ల దశరధ రామ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**- పోలీసు అధికారులను ఆదేశించిన, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**

రాయచోటి ఫిబ్రవరి 3: జనసముద్రం అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)” కార్యక్రమం నిర్వహించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు.సోమవారం ““ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని ఎస్పీ గారు పోలీసు అధికారులను ఆదేశించారు.

# పట్టబద్ధుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నరసరావుపేటలో జరిగిన టిడిపి, జనసేన, బిజెపి సమన్వయ కమిటీ సమావేశం





జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 3, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై నరసరావుపేటలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ పల్నాడు అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్ ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు, భాష్యం ప్రవీణ్, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, జనసేన, బీజేపీ నాయకులు, ఏడు నియోజకవర్గాల తెదేపా పరిశీలకులు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా జరిగిన యర్రబాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 3, వెల్దుర్తి.



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కొలువై ఉన్న అలివేలు మంగ సమేత శ్రీ



వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారి పీటలపై 22 జంటలు పూజా కార్యక్రమం లో కూర్చోవటం జరిగింది. పుర వీధుల్లో మేళతాళాలతో స్వామి వారిని ఊరేగించారు. అనంతరం దేవస్థానం లో ఎదురుకోలాటం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా వసంత పంచమి వేడుకలు నిర్వహణ.

జన సముద్రం న్యూస్ మాచర్ల, ఫిబ్రవరి 3.మాచర్ల పట్టణంలోనీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం రోజు అక్షరాభ్యాసం నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సరస్వతీ పూజ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు యాజమాన్యం వారు, రామకృష్ణ శ్రీధర్ గుప్తా, డాక్టర్ శివ, హరిష్ చంద్ర పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రత్యేక పూజలు అనంతరం చిన్నారులకు పాఠశాల యాజమాన్యం వారు పలక బలపం ఇచ్చి వారిచే అక్షరాభ్యాసం చేయించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అర్చకులు భారత్ కుమార్ చార్యులు, పాఠశాల ప్రిన్సిపాల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ, ప్రతి ఏడాది మాఘమాసంలో శుద్ధ పంచమి రోజున వసంత పంచమిని జరుపుకుంటారు, ఈ పవిత్రమైన రోజున సంగీతం,కళలకు దేవత అయిన సరస్వతీ దేవిని ప్రత్యేకంగా పూజిస్తారు. ఈ పవిత్రమైన రోజే సరస్వతీ దేవి జన్మించినట్లు పురాణాల ద్వారా తెలుస్తుంది.ఈ పండుగ పర్వదినాన ప్రతి ఒక్క పాఠశాలలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు.ఈరోజున చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం వల్ల వారు త్వరగా పురోగమిస్తారని అని తెలిపారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు మరియు వారి తల్లితండ్రులు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ఇన్చార్జి లు గౌరీ, నాగజ్యోతి, శ్రీ లక్ష్మీ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అంజయ్య నాయక్, విద్యార్థిని విద్యార్థులు మరియు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం జీవనజ్యోతి ఆనంద నిలయం లో ఒక భాగం

ముక్కా వారి పల్లి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 0 3




ఎన్. ఆర్. ఐ, ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్రిత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఒక భాగంగా జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రకటనల్లో తెలిపారు వివరాలలోకి వెళితే ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం శాశ్వత నిత్య అన్నదానం లో భాగంగా దాదాపు మూడు సంవత్సరాల నుండి క్రమం తప్పకుండా నెలలో మూడు రోజులు మూడుపూటలా అన్నదానం జరిపిస్తూ జీవనజ్యోతి ఆనంద నిలయం నందు ఒక భాగంగా అండగా నిలుస్తున్నారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకుంటున్న ప్రతి ఒక్కరూ ఒక్కొక్కరుగా పేరుపేరునా ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ దినదినాభివృద్ధి చెందాలని జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఒక భాగంగా నెలలో మూడు మూడు రోజులు మూడుపూటల ఆకలి తీరుస్తూఎల్లవేళలా అండగా నిలవాలని ఆకలి తీర్చుకుంటున్న వారు ప్రత్యేకంగా తెలిపారు



## భద్రాచలం సరస్వతి శిశు మందిర్ లో సామూహక అక్షరాభ్యాసం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి03,బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. టెంపుల్ టౌన్ భద్రాచలం: భద్రాచలంపట్టణంలోని కూనవరం రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ ఆవాస విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం అత్యంత వైభవంగా నిర్వహించినారు. మాఘసుద్ధ పంచమి రోజున శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు సందర్భంగా 82 మంది చిన్నారులు వారి తల్లిదండ్రులతో అక్షరభ్యాసం చేయించుకున్నారు.అమ్మవారికి అభిషేకము సరస్వతి హెూమం ఘనంగా నిర్వహించినారు. సుమారుగా 500 మంది పాల్గొన్నారు. చిన్నారుల ప్రదర్శనలు అతిథులను పిల్లల తల్లిదండ్రుల ను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ప్రాంత సైక్షనిక ప్రముక్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు, సరస్వతీ విద్యాపీఠం తెలంగాణ సైక్షనిక ప్రముక్ శ్రీ వాసవి, హైదరాబాద్ భాస్కర్ రావు, సిటీ కేబుల్ కోదూరు. సత్యనారాయణ,మువ్వా తనయంతి, వరలక్ష్మి చైర్మన్ పౌల్రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్, కమలా రాజశేఖర్, అన్నపూర్ణ, లలిత, రాజ శ్రీనివాస్, ముఖ్యఅతిథిగా రమాదేవి, ఎంఈఓ, ఆవుల సుబ్బారావు, ఎం,గీత తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీటిసి సభ్యురాలు ఇంటిపై జరిగిన దాడికి తెలుగుదేశం పార్టీకి గాని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గాని ఎటువంటి సంబంధం లేదు.

**వారి కుటుంబ సభ్యులకు ఎంతోమంది వ్యక్తిగత శత్రువులు ఉన్నారు.**

**మహిళలను అని కూడా చూడకుండా ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడడం వారి స్థలాలను దౌర్జన్యంగా అక్రమించుకోవడం.**

**బాధిత మహిళకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించింది నందుకే తెలుగుదేశం పార్టీ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు వైసిపి నేతలు.**

**మంత్రి,టిడిపి పార్టీ పై అసత్య ఆరోపణలు చేస్తే సహించబోం**





లక్కిరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3 లక్కిరెడ్డి పల్లి మండలం జాంద్ర పల్లిలో వైఎస్సార్ సీపీ జడ్పీటీసీ సభ్యురాలు రమాదివి ఇంటి పై జరిగిన దాడికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదన్నారు లక్కిరెడ్డీ పల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి యనమల మదనమోహన్ మండల టిడిపి సీనియర్ నాయకులు ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం దగ్గర వారు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పైన దృష్టి సారించాలని, ఎవరి పైన ఎటువంటి రాజకీయకక్ష్య సాధింపు చేయలేదన్నారు. మాజీ ఎంపీపీ అంపాబత్తిన రెడ్డయ్య వారి కుటుంబ సభ్యులు దప్పేపల్లి గ్రామంలో చేసిన దౌర్జన్యాలు అన్ని ఇన్ని కావన్నారు. మహిళలను చూడకుండా ఇష్టానుసారం దుర్భాషలాడడం గడిచిన ఇదేండ్లలో అధికారం అహంకారంతో అక్రమ కేసులు బనాయించి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిగారికి అంపాబత్తిన రెడ్డయ్య కుటుంబానికి ఎటువంటి రాజకీయ కక్షలు ,కానీ వ్యక్తిగత విభేదాలు లేవన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పై బురద చల్లందుకే వైఎస్ఆర్సిపి నేతలు కుట్రలు చేస్తున్నారన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో జరిగిన అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే త్రాగునీరు రోడ్లు ఇతర మౌలిక సదుపాయాల లో అభివృద్ధి చేసి చూపించామన్నారు. అదే గ్రామానికి చెందిన పీట్ల వెంకట లక్ష్మమ్మ సంబంధించిన స్థలాన్ని కూడా అక్రమంగా ధోరణంగా ఆక్రమించి రోడ్డు వేశారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పదేపదే ఆయన దృష్టికి తేవడం జరిగిందన్నారు. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి బాధిత మహిళలకు న్యాయం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ఆయన కొడుకు ఆయనకు మండలంలో ఎన్నో వ్యక్తిగత శత్రువులు వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని అన్నారు.మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి జరిగిన విషయాలను పూర్తిగా తెలుసుకోకుండా మీడియా సమావేశంలో మాట్లాడడం సరికాదు. వారి ప్రభుత్వంలో గంజాయి,అక్రమ మద్యం,ఇసుక మాఫియా,బెట్టింగ్ ను ప్రోత్సహించారని ఆయన గ్రహించాలన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో ప్రభుత్వ భూములు తోపాటు మధ్యతరగతి ప్రజల భూములను ఆక్రమించుకోవడం ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా బెదిరింపులకు పాల్పడినట్లు బాధితులు మీడియా ఎదుట వాపోయారు. జడ్పిటిసి కుటుంబ సభ్యుల వల్ల తమకు ఎప్పుడైనా ప్రాణహాని ఉందని బాధితురాలు మంత్రి జిల్లా ఎస్పీ చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలోని డీటీకి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బాధితులు గతంలో ఆయన చేసిన అక్రమాలు పై చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని సమర్పించారు...

# అనంతపురం గంగమ్మ జాతరకు సర్వం సిద్ధం చేస్తున్నాం

### ఆలయ కార్యనిర్వాహ అధికారి కే శ్రీనివాసులు

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3 లక్కిరెడ్డిపల్లి మండలం అనంతపురం గ్రామంలో వెలిసిన శ్రీ గంగమ్మ దేవస్థానం నకు నూతనముగా బాధ్యతలు చేపట్టిన ఈవో కె శ్రీనివాసులు శ్రీ అమ్మవారి ఆలయమునకు కలర్స్ ఎల్ఈడి బల్బ్ ఏపిస్తానని అభివృద్ధి బాటలో ప్రయాణిస్తానని చెప్పిన మాట ప్రకారము దేవదాయ శాఖ ఉన్నత అధికారుల ఆదేశముల మేరకు రెండు కలర్స్ హైవే ను మరియు స్మోగ్రే కలర్స్ ఎస్టిమేట్ ఆమోదం పొంది ఉన్నారు కానీ మిగిలిన మూడు కలర్స్ దాతలు సహకారముతో భక్తాదుల సూచనల మేరకు రాజగోపురము ముందర మంటపము మరియు శ అమ్మవారి అంత్రాలయం, విమాన గోపురం లకు మల్టీ కలర్స్ ఏర్పాటు చేయుటకు గాను కోటప్పకొండ నందు పనిచేయుచున్న పెయిం టర్స్ తీసుకొని వచ్చి కలర్స్ వేయుటగాను.%=o% .6.00.000.00. లకు. ఒప్పించుకు న్నారు ఆలయ కార్య నిర్వహణ అధికారి మాట్లాడుతూ అమ్మవారి జాతర దగ్గర పడుతుం డడంతో ఆలయ చుట్టుపక్కల ఉండేటటువంటి పిచ్చిముక్క లేరు చేయడం, భూమిని చదును చేయడం, నేటి సదుపాయం, విద్యుత్ సదుపాయం భక్తాదులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నదే తనదేమని దానిలో భాగంగానే, ఆరు సంవత్సరాల క్రితం నుంచి వెయ్యి నటువంటి రంగులను వేయిస్తున్నాము అన్నారు, దేవలంలో క్యూ పద్ధతి, జాతరకొచ్చేటటువంటి



భక్తులందరికీ విఐపి లకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా అమ్మవారి దర్శనం చేయిస్తామని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటేశు గురుస్వామి కావలి అంజి గంట వెంకట కృష్ణ కుర్రసునీల్ చిన్న కొందు భాస్కర్ సూరి పెయింటర్ ఆదిమూలం రెడ్డి శేఖరు అర్చకులు చక్రాల మని టి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు



## అన్నప్రాసన వేడుకల్లో చింతలపూడి నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ కంభం విజయరాజు

జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా ,చింతలపూడి ఫిబ్రవరి 3:చింతలపూడి మండలం రేచర్ల గ్రామం వైస్సార్సీపీ నాయకులు అడపా వెంకట అప్పయ్య మనవరాలు అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వాదించిన చింతలపూడి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ కంభం విజయరాజు ఎంపీపీ రాంబాబు , సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## పామిడి నిట్టూరునిలయం పాఠశాలలో ఐదుం సంవత్సరాల లోపు పిల్లలకి "సామూహిక అక్షరాభ్యాసం"

జనసముద్రం న్యూస్ జనవరి 03 ( పామిడి )

పామిడిలో బొడ్రాయి దగ్గర ఉన్న శ్రీ సరస్వతి విద్యా మందిరం , నిట్టూరునిలయం పాఠశాల , పామిడి లో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. ఇందులో 30 మంది చిన్నారులు అక్షరాభ్యాసం చేయించుకొన్నారు . ప్రధానా చార్య లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమ విశిష్టత గురించి హెడ్మాస్టర్ తులసి బాయి పిల్లల చేత అక్షరాభ్యాసం చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ మెంబర్లు, చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కృష్ణా, జగ్గయ్యపేట వర్గ సమన్వయ కమిటీలో పాల్గొన్న పిల్లి మాణిక్యాలరావు

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3.ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సమావేశంలో లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బూత్ స్థాయిలో పట్టభద్రుల ఓట్లను ఎలా గుర్తించాలి, ఏ విధంగా ప్రచారం చేయాలో నియోజకవర్గ ముఖ్య నాయకులకు ఆయన తెలియజేయడం జరిగింది.



## నర్సరావుపేట లో జరిగిన పట్టభద్రుల ఎంఎల్సీల సమావేశం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 3.జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మరియు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఎంఎల్సీ ఎలక్షన్ మీటింగ్ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు జనసేన పార్టీ ఇంచార్జ్ బూసా రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి పులి హరి, వెల్దుర్తి మండల జనసేన అధ్యక్షుడు గంధం మల్లయ్య , కారంపూడి మండల అధ్యక్షుడు కేసనపల్లి కృష్ణబాబు,మాచర్ల మండల సాంబ, టౌన్ నాయకులు కొమ్మర్ లాల్ కృష్ణ, కారంపూడి మండల ఉపాధ్యక్షుడు కామేపల్లి కొండలు, పల్నాడు జిల్లా ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 3.

పల్నాడు జిల్లా నరసరావుపేటలో రావిపాడు రోడ్డులో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రావ్య. ఎం నాగేశ్వరావు ఆధ్వర్యంలో 36వ రోడ్డు సేఫ్టీ తనిఖీలలో భాగంగా పట్నంలోని పలు స్కూల్స్. కాలేజీ స్ వాహనాల బాడీ ఫిట్నెస్ ను.ఇన్సూరెన్స్ డాక్యుమెంట్స్. మరియు బస్సులలోని సీట్ల పరిమితిని మించి ఎక్కువగా ఎక్కువగా ఎక్కించిన వారిపై కేసులు నమోదు చేయడం చెక్ చేయడం జరుగుతుంది. సోమవారం కనీసం నాలుగు కాలేజీలు బస్సులకు సంబంధించి.20 కేసులను రాయడం జరిగినది. ఈ చెకింగ్ లో భాగంగా1.ఎం. నాగేశ్వరరావు.(ఏఎంవిఐ) 2.శ్రావ్య (ఏఎంవిఐ)3.సిహెచ్. మనీషా(ఏఎంవిఐ)4.ఏంఎల్. వంశీకృష్ణ (ఏఎంవిఐ) పలువురు అధికారులు తనిఖీ చేయడం జరిగినది.

## వైభవంగా సరస్వతి జయంతోత్సవాలు

### -సామూహిక అక్షరాభ్యాసములు

### -సరస్వతి మాతాకు విశేష పూజలు



జన సముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 3:(కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం సమీపంలోని అనంతసాగర్ లో కొలువై ఉన్న సరస్వతి మాత ఆలయంలో సోమవారం వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని జయంతోత్సవాలు ఘనంగా జరిగాయి. దేశములోనే మొట్టమొదటిగా నిలబడి ఉన్న వీణాపాణి సరస్వతీ మాత మూల విగ్రహం కలిగి ఉన్న ఏకైక క్షేత్రంగా విరాజిల్లతన్నది ఇక్కడి సరస్వతీ క్షేత్రం. ఆదివారం నుండి త్రిరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుండే భక్తులు అధిక సంఖ్యలో బారులు తీరారు. ఆలయంలో వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని అమ్మవారికి చతు షష్టి ఉపచారాలతోపాటు పంచామృత అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం జరిగింది. పలువురు తమ పిల్లలకు అక్షర స్వీకారం పెట్టించారు. అనంతరం అమ్మవారి రథోత్సవము వైభవంగా జరిగింది. త్రిరాత్రోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం కలశస్థాపన, మంటపదేవత ఆహ్వానము తదితర కార్యక్రమాలతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరింప చేశాయి. సోమవారం ధార్మిక ప్రవచనాలు, సాయంకాలం ప్రత్యేక పూజలు మహా మంగళహారతి వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త అష్టకాల విద్యా మనోహర శర్మ, ఆయన సోదరుడు విద్యా చరణ్ శర్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు కొనసాగగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తరించారు.



### వికలాంగుల స్వయం ఉపాధి

### పథకంలో అన్యాయం మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి ఫిబ్రవరి 3 జనసముద్రం న్యూస్ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వికలాంగుల స్వయం ఉపాధి పథకం లో అన్యాయం జరుగుతుందని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఒక ప్రకటనలో అన్నారు. 2024 2025 వికలాంగుల బడ్జెట్ కేటాయించింది.50 కోట్లు అందులో స్వయం ఉపాధి కి కేటాయించింది. మూడు కోట్లు పరికరాలకు మాత్రం 47 కోట్లు కేటాయించార న్నారు. స్వయం ఉపాధి బడ్జెట్ ప్రకారం చూసుకుంటే మండలానికి ఒక్క వికలాంగునికి కూడా వచ్చే పరిస్థితులు కనిపించడం లేదన్నారు. స్వయం ఉపాధి బడ్జెట్ 10 కోట్లకు పెంచి 100% సబ్సిడీ లోన్ లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు.అదేవిధంగా మోడ్ రైజ్ వెహికల్స్ లలో వికలాంగులకు విద్య అర్హత తో సంబంధం లేకుండా ఇవ్వాలన్నారు. ఎందుకంటే గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిరక్షరాశులు ఎక్కువగా ఉన్నారని స్వయం ఉపాధి మోటార్స్ వెహికల్ కీ విద్య అర్హత లేకుండా సదరం సర్టిఫికెట్ లో 40% నుండి 60% ఉన్న వికలాంగులను. వెహికల్స్ లకు అర్హులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసులు ప్రవీణ్ కుమార్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూర్ లో ఘనంగా వసంత పంచమి

జనసముద్రం న్యూస్ జనవరి - 3

త్వరలో మండలంలోని స్థానిక శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో ఈరోజు వసంత పంచమి సందర్భంగా ఆలయంలో కొలువైన సరస్వతి దేవి అమ్మవారికి అష్టోత్తర శతనామ పూజ పుష్పాలంకరణ మహా నివేదన మంత్రపుష్ప సహిత ఆత్మ ప్రదక్షణ పూజా కార్యక్రమాలు మరియు సామూహికంగా అక్షరాభ్యాస పూజ కార్యక్రమాలు ఘనంగా ఆలయ అర్చకులు రామగిరి విక్రమ్ శర్మ రాగి భాస్కరాచార్యులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో శాశ్వత నిధి నిర్వహణ కమిటీ అధ్యక్షులు కల్లూరి నాగేంద్ర చారి గారు ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి పూర్ణాచారి గారు కోశాధికారి అలుగోజు చంద్రశేఖర ఆచారి గారు ఉపాధ్యక్షులు బోగోజు సదానంద చారి పబోజు వెంకటాచారి గారు సహాయ కార్యదర్శి అబ్బనపురి పూర్ణాచారి గారు రాగి శ్రీనివాస్ ఆచారి గారు గజ్జల వెంకటేశ్వర్లు గారు మరియు భక్తులు విశేషంగా పాల్గొన్నారు

## డబ్బు కులం మతం ప్రాంతం చూడని నిత్య అన్నదానం,సమాజ సేవకుడు

### పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి






ఉమ్మడి కడప జిల్లా జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 03 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె నుండి2: 5కీ, మీ పెద్దఓరంపాడు పంచాయతీపాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసియున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం ఆకలితో ఉన్నవారికి కులం మతం వర్గం వర్ణం ప్రాంతం డబ్బు లాంటి సంబంధం లేకుండా ఏ ఒక్క రూపాయి అవసరం లేకుండా ఎంతోమందికి ఆకలి తీరుస్తూ అక్కున చేర్చుకుంటున్న జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి తన చిన్ననాటి నుండి పక్కవారికి సహాయం చేస్తూ విద్యార్థి దశ నుండి తోటి విద్యార్థులకు చిన్నచిన్న సహాయమందిస్తూ ఐదో తరగతి నుండి తన తోటి విద్యార్థులకు తల్లిదండ్రులు లేని వారిని గుర్తించి వారికి సహాయం చేయుటకు పెద్దవారి సహాయం తీసుకుంటూ ఎంతోమందికి తోటి విద్యార్థులకు సహాయం అందిస్తూ తన విద్యా అభ్యాసం బి ఎ లిట్, సేవే మార్గం సేవే దైవం మానవ సేవ మాధవ సేవ మానవత్వం మన అందరిదీ అంటూ జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం స్థాపించి బాధ్యతలు చేపట్టి ఎంతోమంది పేదలకు అనారోగ్యంతో బాధపడే వారికి కుటుంబ భారం మోయలేని వారికి కుటుంబ బాధ్యతలు భారమైన వారికి దాతల ద్వారా ఆర్థిక సహాయమందిస్తూ ఎంతోమంది పేదల మనసులలో గొప్ప స్థానాన్ని కలిగి ఎంతోమందిని ఆదుకుంటున్న స్వామి ఆదర్శంగా నిలుస్తూ సహాయం చేయడం మానవ ధర్మం, సేవ చేయడం అలవాటుగా మార్చుకొని మానవత్వం మనందరిదీ అను నినాదం పైన కృషి పట్టుదలతో ఎంతో మందికి సహాయం అందిస్తున్న పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రపంచ దేశాలకి ఒక ఆదర్శం అని ఆ ప్రాంతాల ప్రజలు కో కొల్లలుగా ప్రజలు అంటున్నారు.

## చింతలపూడి ఎక్సైంజ్ వారు 800 లీటర్లు నాటుసారా ధ్వంసం





జనసముద్రం ఏలూరు జిల్లా ఫిబ్రవరి 3ఏలూరు జిల్లా శ్రీలత మరియు డిస్టిక్ ప్రొఫెషనల్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా ఏ ఆవులయ్య ఆదేశాల ప్రకారం చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల కామరపు కోట మండలం గుంటుపల్లి గ్రామంలో నాటు సారాయి తయారీకి పనికి వచ్చే 800 లీటర్ల బెల్లపు ఓటను ధ్వంసం చేసి 05 లీటర్ల నాటు సారాయిని స్వాధీనపరచుకొని ఏ 1) మేక నాగేశ్వరరావు ,ఏ 2) పరస కళ్యాణం అను ఇరువురిపై స్థానిక చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో కేసు నమోదు చేయడమైనది అని చింతలపూడి ఎక్సైజ్ సి ఐ పి. అశోక్ తెలిపినారు. ఈ దాడులలో హా సి పురుషోత్తమరావు కానిస్టేబుల్స్ దుర్గాప్రసాద్ సత్యనారాయణ పాల్గొన్నారు. మరియు నవోదయం 2.0 పాంప్లెట్స్ ని నాగిరెడ్డిగూడెం, రేచర్ల, మరియు ప్రగడవరం గ్రామ సచివాలయాల లో అంటింపజేసి గ్రామస్తులతో కలిపి టోల్ ఫ్రీ నెంబర్ 14405 కు నాటు సారా అక్రమ మద్యం గంజాయి తదితర మాదకద్రవ్యాల కోసం సమాచారం ఇవ్వమని గ్రామసభ నిర్వహించారు మరియు గీత కులాల బ్రాందీ షాపుల దరఖాస్తు దారులు ఈ అవకాశం వినియోగించుకోవాలని గీతకులాల పెద్దలతో చింతలపూడి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో సమావేశం నిర్వహించారు దరఖాస్తు తీసుకున్న గడువు తేదీ 05- 02- 2025 గా తెలిపినారు

## కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ లో చేరికలు

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.అమంగల్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన చంద్రనయపల్లి పెద్దతండ చిన్న తండా శ్రీరామ్ నగర్ తండా కు చెందిన బిజెపి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున ఆమనగల్ జడ్పిటిసి అనురాధ పత్య నాయక్. ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది బిఆర్ఎస్ పార్టీ గిరిజనులకు ఎప్పుడు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చెప్పడం జరిగింది గతంలో ఎల్ హెచ్ పి ఎస్ మా తండాలో మా రాజ్యం ఉన్న డిమాండ్ ని కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 800 గ్రామపంచాయతీలు ఉన్న గ్రామ పంచాయతీలను మా తండాలో మా రాజ్యం డిమాండ్ మేరకు 1200 గ్రామపంచాయతీ చేసిన ఘనత కేసిఆర్ కి దక్కిందని జయపాల్ యాదవ్ చెప్పడం జరిగింది . అదేవిధంగా ఆమనగల్ నడిబొట్టులో రెండు కోట్ల 50 లక్షలు నిధులతో సేవాలాల్ గిరిజన భవన్ నిర్మించిన ఘనత కేసిఆర్కే దక్కిందని అదేవిధంగా హైదరాబాద్ బంజారాహిల్స్ లో రెండెకరాలలో సేవలల్ విగ్రహాన్ని విగ్రహం సేవలల్ భవన నిర్మించిన ఘనత కేసిఆర్ కి దక్కిందని జైపాల్ .చెప్పడం జరిగింది ఇలా చెప్పకుండా పోతే కళ్యాణ లక్ష్మి పుట్టిందే గిరిజన తండాలోఅని చెప్పడం జరిగింది పార్టిల్లో చేరిన వారికి స్వాగతం చెపుతూ ఇతర పార్టీల వారు ఎవరిని ఎవరిని ఇబ్బందులు పెట్టినా కలిసికట్టుగా మిమ్మల్ని కాపాడుకుంటామని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ చుక్క నిరంజన్ గౌడ్ ఎంగలి రఘు



బాలస్వామి యూత్ అధ్యక్షులు వడ్డే వెంకటేష్ గణేష్ వరికుప్పల ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ మాజీ సర్పంచ్ సోనా శ్రీను నాయక్, హేమ్లా నాయక్,జటవత్.కుమార్ కుమార్, జటవత్ పంతునాయక్, నిరంజన్, జైపాల్, శ్రీకాంత్, శ్రీను, గోపాల్, మల్లేష్, సోమ్లా, లస్కర్,, రవి, రాము, సందీప్, దేశ్య, విజయ, జ్యోతి, కవిత, సాలి, శాంతి, లక్ష్మి, దస్లీ, రజిత, సక్రి, రాజు, రామచందర్, బాల్య, జగన్, దేవి, రమేష్, కమల, సక్రు, లాలి, బిఆర్ఎస్ నాయకులు గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.



### జేఎన్టీయూ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి.-

### పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులతో కలిసి మూడు కోట్ల సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు మాట్లాడుతూ... మహిళా విద్యార్థులను ఇష్టానుసారం బూతులు మాట్లాడుతూ విద్యార్థులను వేధిస్తున్న క్లర్కు సుందర్ ను సస్పెండ్ చేయాలని, తక్షణమే లేడీ వార్డెన్ నియమించాలని, విద్యార్థులకు సరిపడా ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని, విద్యార్థులు చదువుకోవటానికి లైబ్రరీని ఏర్పాటు చేసి అక్కడ మీకు బుక్స్ ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ఏర్పడిన ఈ జేఎన్టీయూ కళాశాలలను ఈ ప్రభుత్వం పట్టించుకోకుండా డబ్బులు విడుదల చేయకుండా తాచారం చేస్తూ నిర్లక్ష్యానికి గురిచేస్తుందని ఆరోపించారు. త్రాగటానికి నీ లేక కనీసం కాలకృత్యాలు తీసుకోవటానికి కూడా మంచినీరు అందివ్వటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ కళాశాల అని జేఎన్టీయూలో చేరటానికి విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వచ్చి జాయిన్ అవుతే నేడు ఆ విద్యార్థులు చదువు కొనసాగే పరిస్థితి లేకుండా అరకొర వసతులు కల్పించి చేరిన విద్యార్థులందరూ తిరిగి ఎవరి ఊర్లకు వాళ్ళు పోయే విధంగా చేసి ప్రభుత్వం విద్యకు దూరం చేసే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సరిపోయిన గదులు లేకపోవడం కనీసం కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థులకు క్లాసులో ప్రొజెక్టర్ కూడా పెట్టకపోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి విద్యార్థులకు అనుగుణమైనటువంటి వసతులను కల్పించి వారి యొక్క భవిష్యత్తును కాపాడాలని వారి యొక్క విద్యకు సరైనటువంటి ప్రొఫెసర్లను నియమించి వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుస్మంత్. కళాశాల నాయకులు భూక్య లిఖిత, ధనుష్, శ్రీ కావ్య, లలిత, కావేరి, జాహ్నవి, అర్జున్ విటల్ విజయ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



### మాజీ ఎంపీపీనూతి రమేష్

### తల్లి గారి చిత్రపటానికి తంగళ్ళపల్లి రవికుమార్

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధియాదాద్రి భువనగిరి వలిగొండ మండలం ఎంపీపీ నూతి రమేష్ గార్ల తల్లి గారి దశదినకర్మ సందర్భంగా వారికి ఘనంగా నివాళులర్పిస్తూ టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ కే సోమయ్య సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఎండి జలీల్ కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ యువ నాయకుడు ఎండి కరీం బాయ్ ఎండి తాయారు హరి యాదవ్ అంజన్ కుమార్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి ఆస్పత్రి శిబిరం

యాదాద్రి భువనగిరి జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరంలో 900మంది కంటి పరిక్షలు చేయించుకున్నారు వారిలో 243 మందిని కంటి ఆసుపత్రి కొరకు హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రికి పంపడం జరిగింది ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ,కుంభం కీర్తీ రెడ్డి ,కుంభం శ్రీ రామ్ రెడ్డి వైద్యులు పాల్గోన్నారు..

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం04, ఫిబ్రవరి,2025

# పి ఎం మోదీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్.అభివృద్ధి నిరోధకులు కేంద్ర బడ్జెట్లో తెలంగాణపై వివక్ష

**- హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శనిగరపు సాహు.**



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి3:
ఎలుకతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో సాహు..... మాట్లాడుతూ,.. తెలంగాణ పైన కేంద్రం విద్వేషం చూపుతుంది బీజేపీ ఎంపీ లలో తెలంగాణ డిఎన్ఏ ఉంటే ఇప్పటికైనా గొంతు ఎత్తాలి అని అన్నారు, కేంద్రాన్ని పదేళ్ల నిధులు స్ లేదని ఇన్నాళ్లు చెప్పుకొచ్చారు.రాష్ట్రాలు అన్ని కలిస్తేనే యూనియన్ బడ్జెట్ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర క్యాబినెట్ మినిస్టర్లు అయి ఉండి తెలంగాణకు బడ్జెట్ గాడిద గుడ్డు తెచ్చిన వీరిని అభివృద్ధి నిరోధకులుగా బిజెపి విధానాలను వ్యతిరేకిస్తూ బడ్జెట్ కు వ్యతిరేకంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్నం. పీఎం మోడీ తెలంగాణ అభివృద్ధి సంక్షేమం శూన్యం కిషన్ రెడ్డి బండి సంజూలను జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో తెలంగాణ యువత నిరసనలు తెలుపాలని కోరుకుంటున్నాం తెలంగాణపై ప్రేమ ఉంటే వారిద్దరూ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి దిశగా కాకుండా రాజకీయ ప్రయోజనాలకు బడ్జెట్లో పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసమే బడ్జెట్ ప్రవేశపెట్టినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలపై కేంద్రం చూపిస్తున్న వివక్షకు బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమని అన్నారు. కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులు అందిస్తే వికసిత్ భారత్ ఎలా సాధ్యమని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి జీఎస్టీ ఇతర పన్నుల రూపంలో రూ.లక్ష కోట్లు వసూలు చేస్తున్న కేంద్రం.కనీసంరూ.40వేల కోట్లు కూడా తిరిగి ఇవ్వకపోవడం బాధాకర మన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలపై విమర్శలు గుప్పించే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు.
కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచన చేసేదేమిటంటే నీ పార్లమెంటు పరిధిలోని హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో వేయికోట్లపైగా నిధులతో సంక్షేమ సారధి అభివృద్ధి ప్రదాత పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఫాలో కావాలని చెప్పి కలిసి అభివృద్ధి చేయాలని చెప్పి ప్రత్యేక సూచన చేస్తున్నాం ...

# లక్షలాది డప్పులు - వేలాది గొంతుల వాల్ పోస్టర్ ఆవిష్కరణ.



జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి3:
లక్షల డప్పులు - వేలాది గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఈ రోజు వసన్ పర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర లక్షలాది డప్పులు-వేలాదిగొంతుల వాల్ పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది.
మిగిలింది మూడు రోజులే అందరూ చలోహైదరాబాద్ మహా ప్రదర్శనకు మాదిగ జాతి బిడ్డలు అందరూ సిద్ధం కావాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పుట్ట రవి మాదిగ,అరెపెల్లి పవన్ మాదిగ, రాజారపు బిక్షపతి మాదిగ,మేకల రమేష్ మాదిగ రేణికుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ,నమిండ్ల సూర్యం మాదిగ, ముట్టెడ సాంబయ్య మాదిగ,మేకల ప్రభాకర్ మాదిగ,మేకల బాబు మాదిగ, రాజారపురత్నం మాదిగ,ఎల్తూరి సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని పిసిసి అధ్యక్షులకు వినతి



జనసముద్రంన్యూస్ జిల్లా ప్రతినిధి:
తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ ఈరోజు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణానికి ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.
ఈ సందర్భంగా బర్రె జహంగీర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం అలాగే సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువరించినరోజు తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రకటించిన విధంగా వెంటనే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని దేశంలో మొట్టమొదటిసారిగా వర్గీకరణను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని దానిలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఇప్పటికే వర్గీకరణ అంశంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కి కొంచెం నష్టం జరుగుతుందని పార్టీకి నష్టం జరగకుండా మాదిగల దశాబ్దాల న్యాయమైన కోరికను నెరవేర్చాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, మాజీ కౌన్సిలర్లు ఈరపాక నరసింహ, పడి గల ప్రదీప్, కొల్లూరి రాజు, గ్యాస్ చిన్న, దర్గాయి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# పోత్నక్ రోజా నివాళులర్పించిన పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ మంత్రివర్యులు పొన్నం



జనసముద్రం న్యూస్ -జిల్లా ప్రతినిధి
భువనగిరి పట్టణంలోని స్థానిక వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ఇటీవల అనారోగ్యంతో మరణించిన పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారి సతీమణి పోత్నక్ రోజా గారి నివాళి శాంతి భోజనాల కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చీఫ్, ఎం. ఎల్. సి. గౌ: శ్రీ: బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి , ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య , భువనగిరి ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి , మాజీ ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , డిసిసిబి మాజీ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి , డిసిసి అధ్యక్షులు శ్రీ అండం సంజీవరెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి గారి పి ఆర్ ఓ శ్రీ బోరెడ్డి అయోధ్య రెడ్డి గారు, మాజీ శాసనసభ్యులు శ్రీ పైల్ల శేఖర్ రెడ్డి గ, చౌటుప్పల్ ఏసిపి శ్రీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి బీసీ కమిషన్ సభ్యులు శ్రీ రాపోలు జయప్రకాష్ , జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి పి యాదయ్య, మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ గడ్డం విజయ భార్గవ్, తదితరులు పాల్గొని పోత్నక్ రోజా గారి చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం శాంతి భోజనాల కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ గారిని పరామర్శించి కుటుంబయోగక్షేమాలడిగిభగవంతుడు వారి కుటుంబానికి ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల సంఘాల బంధుమిత్రులు బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేష్ , మాజీ చైర్మన్ శ్రీ జడల అమరేందర్ గౌడ్
మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, డి రాములు, సిపిఎం రాష్ట్ర నాయకులు కల్లూరి మల్లేశం గ
, బట్టుపల్లి అనురాధ, మాయ కృష్ణ, సిపిఐ నాయకులు ఎండి ఇమ్రాన్ ఏశాల అశోక్, ఉప్పల ఉదయ్ ,దళిత సంఘం నాయకులు బట్టు రామచంద్రయ్య , శివలింగం, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఇటుకల దేవేందర్ , దర్గాయి హరి ప్రసాద్,కొల్లూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా పోలీసులకు పతకాల పంట



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
మహబూబబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 లో పతకాలు సాధించిన పోలీస్ కృడాకారులకు అభినంధించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్
కరీంనగర్లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడా సమారోహం లొ మహబూబాబాద్ జిల్లా నుండి పాల్గొన్న క్రీడాకారులు 04-స్వర్ణం, 04-రజత మరియు 04-కాంస్యం పతకాలు సాధించారు.
ఈ విజయాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈరోజు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ తమ ఛాంబర్ లో అభినందించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....
నేషనల్ లో సెలక్ట్ అయినా వారు అక్కడ కూడా ప్రతిభ కనబరచి పతకాలు సంధించాలి అని అన్నారు. క్రీడాకారుల విజయాలు పోలీస్ శాఖలో స్ఫూర్తిని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, క్రీడలు శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, క్రీడా స్ఫూర్తి పోలీస్అధికారులమధ్యఐక్యతనుపెంపొందించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు.
అదనంగా, క్రీడాకారులు తమ కృషి మరియు పట్టుదలతో సాధించిన విజయాలు పోలీస్ శాఖకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించేందుకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీలు శ్రీనివాస్, విజయ్ప్రతాప్,ఆర్.ఐలు భాస్కర్,అనిల్, ఆర్.ఎస్.ఐ శేఖర్, సునందా సిబ్బంది పాల్గొన్నారు.

# తిరోగమన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 10న హైదరాబాదులో జరుగు మహాధర్నను జయప్రదం చేయండి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు



యాదాద్రి భువనగిరి జిల్లా
జనసముద్రం న్యూస్ (ఫిబ్రవరి.03)
భువనగిరి సుందరయ్య భవన్లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆఫీసు బేవర్స్ సమావేశంజిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ శనివారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో 2025-26సంవత్సరానికిప్రవేశపెట్టినబడ్జెట్ తిరోగమనంగా ఉన్నదని ఈ ప్రజావ్యతిరేక బడ్జెట్ కు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన సుందరయ్య పార్క్ హైదరాబాదులో నిర్వహిస్తున్నమహాధర్నాలోవ్యవసాయకూలీలు,ఉపాధి హామీ కార్మికులు,అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృద్ధికి శాపంగా ఉండనున్నదని కొండమడుగునర్సింహ అన్నారు.
ప్రజలజీవితాలకు,శ్రామికులబతుకుదెరువుకుశాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పోరెట్ అనుకూల కేంద్ర బడ్జెట్ బడాబాబుల బోజ్జలను మరింత నింపేలా,మధ్య తరగతి ఉద్యోగులను మభ్యపెట్టే విధంగా ఉన్నాదని అన్నారు.నూతన ఆర్థిక విధానాలను మరింత ప్రమాదకంగా అమలు జరిపేందుకు ఈ బడ్జెట్ ప్రోత్సకరంగా ఉన్నదని అన్నారు.ప్రధానంగావ్యవసాయకూలీలకు,కార్మికులకు,కర్షకులకు,అన్నివర్గాల తరగతులకు ఇబ్బందులు తెచ్చే ఈ బడ్జెట్ ను అందరూ వ్యతిరేకించాలని అందుకు నిరసనగా ఈనెల 10న హైదరాబాదులో జరిగే మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరినారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య,గంగాదేవిసైదులు,రాచకొండరాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూలకంటి పౌల్,జిల్లాసహాయకార్యదర్శులుసిరిపంగిస్వామి,గుంటోజిశ్రీనివాస్చారి,సల్లూరికుమార్,కూకుట్లచొక్కాకుమారి పాల్గొన్నారు.

# నూతన శ్రీశ్రీశ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ మూర్తి ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ దంపతులు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
మహబూబాబాద్ మండల కేంద్రంలో ముడుపుగల్ గ్రామంలోనూతనంగానిర్మించినశ్రీవెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ దంపతులు, నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, డిసిసి అధ్యక్షులు జన్నా భరత్ చందర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు మరియు బంధు మిత్రులు ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగిందని, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో సుఖశాంతులతో ఉండాలని వేడుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మార్కెట్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు, అన్ని మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ నాయకులు, పట్టణ నాయకులు, వార్డ్ కౌన్సిలర్లు,మాజీ సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు యూత్కాంగ్రెస్నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ మండల నాయకులు**
**- 8 మంది ఎంపీలు ఉన్న రాష్టానికి ఏమి తీసుకురాకపోవడం సిగ్గుచేటు**







ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు జన్నారం కాంగ్రెస్ నాయకులు నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం చేపట్టారు జన్నారం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజాఫర్ ఖాన్ ఆధ్వర్యంలో బస్ స్టాండ్ వద్ద నల్ల బ్యాడ్జి లు కట్టుకొని నిరసన చేపట్టి దేశ ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ముజాఫర్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎన్నికలు జరగబోయే రాష్ట్రాలు, ఎన్డీఏ భాగస్వామ్య రాష్ట్రాలకు దక్కాయని ఆదిలాబాద్ పార్లమెంట్ సంఖ్య స్థానం లోనే నంబర్ 1 అని కానీ అభివృద్ధి లో గుండు సున్నా అని 8మంది ఎంపి లని గెలిపిస్తే తెలంగాణకి గాడిద గుడ్డు ఇచ్చారా అని ప్రశ్నించారు ఆదిలాబాద్ పార్లమెంట్ లో నలుగురు ఎమ్మెల్యేలు బీజేపీ ఎంపీ కూడా ఉన్నారని ఉమ్మడి ఆదిలాబాద్ ప్రజలకు మోదీ ప్రభుత్వం ద్రోహం చేసిందని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముజాఫర్ ఖాన్ (ఏ ఎం సి)చైర్మన్ లక్ష్మీనారాయణ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి ఇస్సాకు, టౌన్ ప్రెసిడెంట్ దూమల్ల రమేష్ మచ్చా శంకరయ్య. ముత్యం సతీష్ ఏ ఎం సి డైరెక్టర్లు:రేగుంట ప్రదీప్, ముత్తే రాజన్న,సత్తన్న, తిరుపతి,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మామిడిపెల్లి ఇండయ్య,నందు నాయక్, కాస్తూరి బూమన్న,అజార్, గాజుల సత్తన్న, పద్మారావు, కోలా పద్మారావు,లక్ష్మి,ఫాతిమా, బండారి స్వామియువజననాయకులు: దూమల్ల ప్రవీన్,షాకీర్, అజయ్,రాజ్కుమార్,నాగేష్,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంపై కేంద్రం సవతి ప్రేమ..

**- బడ్జెట్ లో మరోసారి మొండిచేయి ..**
**- యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు అడెం సంజీవరెడ్డి....**





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
యాదాద్రి భువనగిరిజిల్లా , భువనగిరి పట్టణంలో టీపీసీసీ పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పార్లమెంట్ బడ్జెట్ లో తెలంగాణ కు మొండి చేయిచూపిస్తూరాష్ట్రనికిబడ్జెట్ కేటాయించకపోవడన్ని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో డిసిసిఅధ్యక్షులుఆడంసంజీవరెడ్డి గారి నేతృత్వంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగింది ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్,ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మైనార్టీ కార్యదర్శి రఫీకుద్ది రఫీకుద్దిన్ గొరి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, k సోమయ్య ,మాజీకౌన్సిలర్లు, ఈరోపాక నరసింహ, సలావుద్దీన్, కరెంకొండ వెంకటేష్ , భువనగిరి మండలం పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరికొండ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పోగల యాదగిరి, గుమ్మడల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బర్రె నరేష్, స్వామి వాసుదేవ రెడ్డి, ఎండి జలీల్ ఎండి కరీం, పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, జ్యోతి, శిరీష అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘట్కేసర్ లో వి - మాట్రిక్స్ ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన షోరూం ప్రారంభోత్సవం

**-ముఖ్యఅతిథులుగా ప్రారంభించిన మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల్ యాదవ్**







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.03) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో వి - మాట్రిక్స్ షాప్ యజమాని బి.రాంచంద్రా రెడ్డి,బి.మహేష్ గౌడ్ ఏర్పాటు చేసిన వి - మాట్రిక్స్ ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహన షో రూమ్ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల్యాదవ్యాదవ్తో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ విద్యుత్ శ్రేణి వాహనాలు పూర్తి పర్యావరణ హితమైనవి.కర్బన ఉద్ఘారాలు అస్సలు ఉండవు.వీటిని వినియోగించడం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు.తద్వారా పర్యావరణ సమతుల్యాన్ని కాపాడిన వారం అవుతాం.రన్నింగ్ కాస్ట్ తక్కువ సంప్రదాయ ఇంధన వాహనాలు(ఐసీఈ)తో పోల్చితే ఎలక్ట్రిక్ వాహనాల్లో ఆపరేటింగ్ కాస్ట్ చాలా తక్కువ.ఈవీల చార్జింగ్ అనేది పెట్రోల్ డీజిల్ కన్నా చాలా తక్కువ ధరకే లభ్యమవుతుంది.అలాగే ఈవీలకు చాలా తక్కువ మెయింటెనెన్స్ అవసరం అవుతుంది.మన దేశంలో ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లపై పలు సబ్సిడీలను అందిస్తోంది.పలు రకాల ఇన్సెంటివ్స్ ఇస్తోంది.అలాగే జీఎస్టీ రేట్లు, ఇన్ కమ్ ట్యాక్స్ ప్రయోజనాలను అందిస్తోంది.పెట్రోల్,డీజిల్ పై ఆధార పడకుండా మన దేశంలో ఆయిల్ ను వేరే దేశాల నుంచి ఉత్పత్తి చేసుకోవాల్సి ఉంటుంది.
అది చాలా ఖర్చుతో కూడుకున్నది.దీంతో విద్యుత్ వాహనాలు బాగా మార్కెట్లోకి వస్తే ఇంధన దిగుమతి తగ్గి, ప్రభుత్వంపై భారం తక్కువవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ,ఉపాధ్యక్షుడు నాగరాజు,మాజీ సర్పంచ్ లు వెంకటేష్ ముదిరాజ్,రామలింగేశ్వర్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మల్లేష్,టీం రేవంత్ రెడ్డి మెంబెర్ సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,కీసర కాంగ్రెస్ నాయకులు రామిడి విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుల సభను జయప్రదం చేస్తాం నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు కోస్గి మొగులయ్య

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రాష్ట్ర దళిత సంఘాల నాయకులు వెంకట్,ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి మొగులయ్య,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్ మండల ప్రధాన కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో మందిపాల్ గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడిగా కోస్గి మొగులయ్యను, ఉపాధ్యక్షుడిగా భవాని కుమార్ ను,ప్రధాన కార్యదర్శిగా పుట్టపాటి నరసింహులును కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈసందర్భంగా నూతనంగా ఎన్నుకున్నా మందిపాల్ ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షుడు మొగులయ్య మాట్లాడుతూ లక్ష డప్పులు వెయ్యి గొంతుకల సభను భారీ ఎత్తున చౌడాపూర్ మండల కేంద్రం నుంచి తరలివెళ్లి విజయవంతం చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎమ్మార్పీఎస్ కమిటీఅధ్యక్షులు పండుగ నరసింహులు,మల్కాపూర్ తిరుపతయ్య,కొత్తపల్లి వెంకటయ్య, చాకల్ పల్లి మాసయ్య,శ్రీనివాస్,మొగుళ్ళపల్లివెంకటేష్,లింగంపల్లి జగదీష్, చౌడాపూర్ ప్రభు,భరత్,వీరాపూర్ మల్కయ్య, మందిపాల్ అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు శివకుమార్,శ్రీనివాస్,రాజు,వివిధ గ్రామాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.





# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్పెషల్ ఆఫీసర్ల పరిపాలన

**- నమ్మి ఓట్లు వేసినందుకు నట్టేట ముంచిన రేవంత్ ప్రభుత్వం.**
**- అభివృద్ధి మాట దేవుడెరుగు కానీ ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.**



జనసముద్ర న్యూస్ ఫిబ్రవరి 3
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీలో 5000 ఓటు జనాభా ఉన్న ఓట్ల కోసం పదే పదే అది చేసి పెడతాం ఇది చేసి పెడతామని మాయమాటలు చెప్పి ప్రజల్ని మోసం చేయడంలో కాంగ్రెస్ నాయకులు పెద్దదిట్టా అని చెప్పుకోవచ్చు వాట్సాప్ లలో పేపర్లలో ఫోటోలు దిగి చేసింది సీమంత అయితే చెప్పుకున్నది కొండంత సాధ్యం కానీ హామీలు ఇచ్చి రైతులను మోసం చేశారు ఎలక్షన్ కోడ్ అమలులో పడుతుందని తెలిసి నాలుగు పథకాలు అమలులో పెట్టి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులుఅని ప్రజలకు మాయ మాటలు చెప్పి ఓట్లు దండుకోవటం కోసం బురిడీ బాబా వేషం వేశారు ఎన్ని ఎత్తుగడలేసినా రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టబోతున్నారని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు నడిపిస్తున్నారు ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ఆటలు సాగబోవని ఈ సందర్భంగా తెలియజేస్తున్నారు కొత్తపేట పంచాయతీ గ్రామ సెక్రెటరీ ఆలీ తక్షణమే మంచినీళ్ళ భావిని పరిశీలించి శుభ్రం చేయించాలని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాత గణేష్ మాట్లాడారు గ్రామంలో పలు కాలనీలలో వీధిలైట్లు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తెలియజేశారు 14 నెలలు గడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఈ సందర్భంగా తెలియజేశారు

# ఇంటి పన్నులు 100% వసూలు చేయాలి





జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 3:
జైపూర్ మండలంలోని వేలాల గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం రోజున జైపూర్ మండలం పంచాయతీ అధికారి శ్రీపతి బాబురావు సమీక్ష సమావేశం నిర్వహించారు, మండల పంచాయతీ శ్రీపతి బాబురావు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన జరిగే వేలాల జాతర బహిరంగ వేలం ప్రకటన గ్రామసభ పారిశుద్ధ కార్యక్రమాలను తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, ఇంటి పనులను ఈనెల చివరి వరకు 100% పూర్తి చేయాలని,గ్రామపంచాయతీరికార్డులనుఎప్పటికప్పుడుఅప్డేట్చేయాలనిగ్రామంలోనిమంచినీటిట్యాంకులను పరిశుభ్రంగా ఉంచాలని, గ్రామంలో సేకరించిన చెత్త నుండి కంపోస్ట్ ఎరువులను తయారు చేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో వేలాల గ్రామ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ డి ఈ అనుమాల విద్యాసాగర్, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# గిరిజనుల సమస్యల పరిష్కారానికి చర్యలు



ఖానాపూర్ నియోజకవర్గ జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
ఉట్నూరు, గిరిజనుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఉట్నూరు ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ గిరిజనులు తమ గోడును వినిపించారు. సిర్పూర్ మండలం కొమ్ముగూడెం చెందిన మారు తనకి ఏదైనా లోన్ ఇప్పించమని
బోథ్ మండలం కోటపల్లి గ్రామానికి చెందిన సోమన్న తనకి బోరు బావి మంజూరు కల్పించమని సిర్పూర్ యు మండలం రాగాపూర్ గ్రామానికి చెందిన కోవశంబు తనకి కిరాణా షాప్ లోన్ కల్పించమని కోరారు. వీరితోపాటు పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు రెండు పడకల గదుల ఇళ్లు, స్వయం ఉపాధి పథకాలు మంజూరు, వ్యవ సాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ పలు సమస్యలతో కూడిన అర్జీలు అందించారు. ఐటీడీఏ ఏపీవో వసంతరావు పీవీటీజీ ఏపీవో మెస్రం మనోహర్, జేడీఎం నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# కె ఎమ్ ఆర్ మల్టీ స్పెషాలిటీ సురక్ష ఆసుపత్రి ప్రారంభం





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
భువనగిరి పట్టణం లోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆసుపత్రి ని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మరియు భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారు ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు
ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం మాట్లాడుతూ చిన్న పిల్లలకు భువనగిరిలో ఎన్నడూ లేని విధంగా అన్ని సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో Dr ఆర్చిత రెడ్డి. Dr పి. మేఘ శ్రీ.అవైస్ చిస్తీ. గోంగూడి మహేందర్ రెడ్డి. ఎనబోయినా ఆంజనేయులు. చింతల క్రిష్టయ్య.పోతంశెట్టి వెంకటేశ్వర్లు. కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.

# గీతాంజలి హైస్కూల్, మహబూబాబాద్ వసంత పంచమిని వేడుకలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
మహబూబాబాద్ పట్టణ పరిధిలో గీతాంజలి హైస్కూల్లో జరుపుకున్నారు, వసంతకాలం ప్రారంభాన్ని గుర్తించే పండుగ, గొప్ప ఉత్సాహంతో మరియు ఉత్సాహంతో. ఈ కార్యక్రమం ఒక అందమైన పూజ వేడుకతో ప్రారంభమైంది, ఇక్కడ విద్యార్థులు మరియు సిబ్బంది సరస్వతి దేవత, జ్ఞానం మరియు జ్ఞానం యొక్క దేవతకు ప్రార్థనలు చేశారు.
పాఠశాలప్రాంగణాన్నిశక్తివంతమైనపువ్వులు,రంగురంగులరంగోలిమరియుక్లిష్టమైనకళాకృతులతోఅలంకరించారు, ఇది పండుగ వాతావరణాన్ని సృష్టించింది.
గీతాంజలి హైస్కూల్ యొక్క వసంత పంచమి వేడుక విజయవంతమైంది, ఇది విద్యార్థులు, సిబ్బంది మరియు తల్లిదండ్రులలో సమాజం, సృజనాత్మకత మరియు భక్తి యొక్క భావాన్ని పెంచుతుంది.
కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ పాఠశాల డైరెక్టర్ కె రామకృష్ణ చదువు అనేది మనకు ప్రత్యేకమైన ఆయుధం చదువు మన యొక్క జీవితాలను మారుస్తుంది అందరు బాగా చదువుకొని మంచి బాటలో సాగాలని కోరుతూ పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం ఎన్ రావు మమత గారు వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయవంతం చేశారు

# సదరం స్లాట్ ల కోసం మీ సేవా సెంటర్ లలో బుక్ చేసుకోవాలి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి.3
జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ ఆదేశానుసారం జిల్లా లో దివ్యాంగులకు వైకల్య పరీక్షలను సదరం క్యాంపు ల ద్వారా నిర్వహించి అర్హత గల వారికి సదరం సర్టిఫికెట్ లను ఇచ్చుటకు గాను ఫిబ్రవరి-2025 మాసంలో జరిగే సదరం క్యాంపులను రేపు అనగా 04.2.2025 నాడు మధ్యాహ్నం 12:00 గంటలకు అన్ని మీ సేవ సెంటర్లలో స్లాట్లు ప్రారంభమగును.
కావున సంబంధిత వారు స్లాట్ బుక్ చేసుకొని వారికి వచ్చిన తేదీన సదరంక్యాంపు జరిగే గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్ లో హాజరు కాగలరని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# కొత్తగూడ బాగా సింగ్ నగర్ నూతన విడిసి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కండ్లే శ్రావణ్ కుమార్

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 3
జన్నారం మండలం
సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గల కొత్తగూడ భగత్ సింగ్ నగర్ నూతన వీడిసి అధ్యక్షులుగా కండ్లే శ్రవణ్కుమార్ను ఏకగ్రీవంగా గ్రామస్తులు ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా నాగుల రాజన్న జనరల్ సెక్రెటరీగా పానుగంటి క్యాషియర్ గా దుర్గం వినోద్ కుమార్ కార్యదర్శులుగా మల్యాల రాజన్న మరియు తదితరులను ఎన్నుకున్నారు



# గూడూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థి మిస్సింగ్

**- పర్యవేక్షణ చేయని ఏ టి డి ఓ భాస్కర్ రావు,ను 10రోజులు అవుతున్న పట్టించుకోని హెడ్మాస్టర్, వార్డెన్ లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్**
**- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్**



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం లో ఇస్లావత్ వికాస్ కోమటిపల్లి తండా, కేసముద్రం మండల్, మహబూబాబాద్ జిల్లా. గూడూరు మండల్ సీతానగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. జనవరి 23వ తారీకు హాస్టల్ లో పంపించిన తండ్రి 30తారీకు వరకు ఆ హాస్టల్లో కనిపించకపోవడంతో తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించిన హాస్టల్ వార్డెన్. 23 జనవరి నాడు ఇస్లావత్ ను తన తండ్రి హాస్టల్లో తోలి పోయినాడు 30 తారీకు తండ్రి కి ఫోన్ చేసి వికాస్ ఇంకా బడికి రాలేదు ఎందుకు అని చెప్పడంతో వెంటనే స్పందించి నేను 23వ తారీకు నాడు నా అబ్బాయిని హాస్టల్లో తోలి పోయినాను. విద్యార్థులను అన్ని తానై చూడవలసిన బాధ్యత గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మరియు వార్డెన్ పైన ఉన్నది. దాదాపు పది రోజులు అవుతున్న కూడా ఇంత నిర్లక్ష్యం విద్యార్థుల పైన కనపరిచిన హాస్టల్ వార్డెన్ మరియు హెచ్ఎం లను మరియు ఎటువంటి పర్యవేక్షణ చేయని ఏ టి డి ఓ భాస్కరరావు లను తక్షణమే సస్పెండ్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి మహబూబాబాద్ జిల్లా కమిటీ ఐటీడీఏ ఎటునాగారం పిఓ చైత్ర మిశ్రా ని డిమాండ్ చేస్తుంది లేనియెడల మహబూబాబాద్ డిడి కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన

## కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.03)
జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం గోకారం గ్రామంలో వలిగొండ మండలం మాజీ ఎంపీపీ నూతి రమేష్ తల్లి కీర్తిశేషులు నూతి ఆండాలమ్మ దశదినకర్మలో పాల్గొని ఆండాలమ్మకి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.
ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్.కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కుక్కదోగు సోమయ్య ముదిరాజ్,బద్దం వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీబీనగర్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,కాంగ్రెస్ నాయకులు ఎండి జలీల్ మరియు నూతి రమేష్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి శుభాకాంక్షలు తెలిపిన:

## సిపిఎం మధిర డివిజన్ మాజీ కమిటీ సభ్యులు ,వల్లంకొండ సురేష్ కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సోమవారం ఫిబ్రవరి 3 :
సీపీఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై ఖమ్మంకు తొలిసారిగా వచ్చిన సందర్భంగా జాన్ వెస్లీ కి పార్టీ కార్యాలయంలో పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపిన, బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన సిపిఎం మధిర డివిజన్ మాజీ సభ్యులు వల్లంకొండ సురేష్, పెద్ద బీరవల్లి గ్రామానికి చెందిన కెవిపిఎస్ జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ.
కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉండి కుల వివక్షతకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం జరగాలని, సమాజంలో అందరికీన్యాయం, సమాన అవకాశాలు ఆర్థిక, రాజకీయ రంగాలలో అందరూ అభివృద్ధి కావాలని, జరగాలని ఎన్నో పోరాటాలు చేసి రాష్ట్ర వ్యాపిత ఉద్యమాలు, సైకిల్ యాత్రలో రాష్ట్రం మొత్తం తిరిగి సబ్ ప్లాన్ సాధనలో కీలక భూమిక పోషించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తాం

జనసముద్రం మహేశ్వరం న్యూస్ (ఫిబ్రవరి 3):
తుక్కుగూడ మునిసిపాలిటీ కేంద్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్ లో సోమవారం వసంత పంచమి శుభ దినాన్ని పురస్కరించుకొని శ్రీ రేణుకా రాజరాజేశ్వరి పీఠం వారి శ్రీ మెల్లూరి నవీన్ శర్మ ఆధ్వర్యం లో రుద్ర సహిత నవ చండీ యాగం నిర్వహించారు.
ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ విద్యార్థులకు చింతల సంగమేశ్వర గుప్తమంచి మాట్లాడుతూ..విజ్ఞానాన్ని, ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేసేందుకు తుక్కుగూడ లో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా సంస్థను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ యాగం నిర్వహించడం వల్ల లోక కళ్యాణం, అందరికీ శుభం కలుగుతుంది అని ఛైర్మన్ బిట్ల శ్రీనివాస రెడ్డి తెలిపారు. వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం కొరకు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చింతల మనీష్ గుప్త, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి, తుక్కుగూడ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సిలర్లు యాదగిరి రెడ్డి, ఎరుకల శివకుమార్ గౌడ్ , బాదవాత్ రవి నాయక్, రెడ్డిగల సుమన్ ప్రిన్సిపాల్ సుమెునా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్ కు సన్మానం

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్
ఆమనగల్లు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన శంకర్ నాయక్ సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మానయ్య ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. సహకారంతో ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులకు కృష్ణ నాయక్, అబ్దుల్ ఖాదర్, అబ్దుల్ అలీమ్, కరీం, శేఖర్ గౌడ్, దేవరశెట్టి మహేష్, ఎన్ఎస్యు జిల్లా కార్యదర్శి ఫరీద్, రహీం, అంజాత్, రఫీ, శివ. తదితరులు పాల్గొన్నారు.



# గాంధారి మైసమ్మ జాతర గోడపత్రుల విడుదల



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 3:
ఈనెల14, 15,16 తేదీలలో జరిగే బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ జాతర గోడపత్రులను ఆదివాసీ నాయకపోడ్ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న సోమవారం రోజున భీమారంలో విడుదల చేశారు, రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న మాట్లాడుతూ గిరిజనుల జాతరైన గాంధారి మైసమ్మ జాతరను ఆదివాసీలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయక్ పోడ్ నాయకులు, రోడ్డ శ్రీనివాస్, తైనేని రవి, మార్నేని లక్ష్మణ్, కొంక పున్నం, అశోక్, మనుబోతుల కుమార్ పాల్గొన్నారు

# భారతదేశం యొక్క సకల గుణనిధి ధర్మానికి నిలువెత్తు రూపం శ్రీరామచంద్రమూర్తి వారు

## –మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.02)
జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ లోని సీతారామాంజనేయ ఆలయంలో స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిజెపి బోడుప్పల్ వెస్ట్ అధ్యక్షులు ఏర్పుల మహేష్,ఘట్కేసర్ మున్సిపాలిటీ అధ్యకులు కొమ్మిడీ మహిపాల్ రెడ్డి,నాయకులు పద్మ రెడ్డి,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# బ్రహోత్సవాలలో పాల్గొన్న చిగురుమామిడి మండల కళాకారులు

చిగురు మామిడి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3:
కరీంనగర్ మార్కెట్ చౌరస్తాలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో చిగురుమామిడి మండలానికి చెందిన సుందరగిరి, చిగురుమామిడి, రేకొండ, లంబాడిపల్లెగ్రామకళాకారులు భజన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కీర్తనలు ఆలపించారు
ఈభజన కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికి దేవాలయ కార్యక్రమ నిర్వాహకులు ప్రశంస పత్రం ఇచ్చి స్వామివారి మెమొంటోతో పాటు శాలువాతో ఘన సత్కారం చేశారు
ఈ కార్యక్రమంలో చిగురుమామిడి కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్, గందె కొమురయ్య, జవ్వాజి రాములు,



చందబోయిన పరశురాములు, పెనుకుల తిరుపతి, మొగిలి బొందయ్య, దుడ్డెలా రవి, మెడబోయిన రాజయ్య, చిట్టంపల్లి మురళి, గూళ్ళ కొమురయ్య, పెసరి బాలయ్య, శ్రీమూర్తి సమ్మయ్య, మల్లం బాలయ్య, నిలిగొండ కిషన్, అనుబోజు బాలకృష్ణ,



చంచల శ్రీహరి, మోరా వెంకటమల్లు, శ్రీరామోజు రాములు, చల్లారపు శేఖర్, గందె రాములు, సంపత్ రెడ్డి, కుమార్ రెడ్డి, గంగుల లింగం, చందబోయిన మల్లయ్య, అశోక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు

# లక్షల డప్పులు-వేల గొంతుల బహిరంగ సభ వాల్ పోస్టర్ల విడుదల

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 3:
మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 07 న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు – వేల గొంతుల" భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కొరకై ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ మాదిగ అధ్యక్షతన జైపూర్ మండల మాదిగ ప్రజా ప్రతినిధులు అందరు కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా మాదిగ ప్రజాప్రతినిధులు ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ న్యాయమైన ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు ఏ పార్టీలో ఉన్న పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా వర్గీకరణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని , రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన డిమాండ్ వెంటనే అమలు చేయాలని కోరారు. అదేవిధంగా భారీ సాంస్కృతిక ప్రదర్శనకు జైపూర్ మండలం నుండి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.



ఈకార్యక్రమంలోసుందిల్లమల్లేష్మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి,
జలంపల్లి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్,చెన్నూరి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు, ఇరుగురాల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు,చిప్పకుర్తి వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు,మేడి తిరుపతి మాదిగ మాజీ జెడ్పిటిసి ,మంతెన లక్ష్మణ్ మాదిగ మాజీ ఎంపిటిసి ,ఆసంపల్లి శ్రీకాంత్ మాదిగ యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,రెగుంట రాకేష్ మాదిగ డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ,కలగూర రాజకుమార్ మాదిగ టిఆర్ఎస్ నాయకులు న్యాయవాది ,ఆసంపల్లి రాయమల్లు మాదిగ మాజీ సర్పంచ్ ,కుంటాల నరసయ్య మాదిగ మాజీ సర్పంచ్ , రామగిరి రాము మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,నిట్టూరు ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ,తోకల సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, జలంపల్లి రాకేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు, నిట్టూరి జనార్దన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధికారి ప్రతినిధి ,చిప్పకుర్తి లింగన్న మాదిగ మాజీ మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ,జాగేటి వెంకటస్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు, ఇరువురాల లింగన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లానాయకులు,రేగుంటలింగయ్య మాదిగ,చిప్పకుర్తి సతీష్ మాదిగ ,రామగిరి రాకేష్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3)
హుజురాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు సోమవారం ఘనగా నిర్వహించారు. సరస్వతిదేవి విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం పిల్లలచే సామూహిక అక్షర అభ్యాసం చేయించారు. సరస్వతి దేవి ఆవాహన పూజ, హెూమము, సామూహిక అక్షర అక్షరాభ్యాసం జరిపారు. చిన్నారులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహించేలా సరస్వతీ అమ్మవారి కటాక్షం ఉండాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభం..

- గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు..
- టీచర్స్ స్థానానికి ముగ్గురు..నామినేషన్లు స్వీకరించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...




(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3)
మెదక్ నిజామాబాద్ కరీంనగర్ అదిలాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల పర్వం సోమవారం ప్రారంభమైంది. కరీంనగర్ కలెక్టరేట్లో ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేపట్టారు. గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 9 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి ఆరుగురు, టీచర్ స్థానానికి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. ఇందులో ఇద్దరు అభ్యర్థులు గ్రాడ్యుయేట్, టీచర్స్ స్థానానికి రెండిట్లో నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం 12 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. అభ్యర్థుల నుంచి ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తన ఛాంబర్లో నామినేషన్ల ను స్వీకరించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు తగిన సూచనలు సలహాలు అందించేందుకు అధికారులు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.

# దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.03)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన గొలనుకొండ వెంకటేష్ దశదినకర్మ హాజరై వెంకటేష్ కి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,గోరుగంటి మహేష్,గోలనుకొండ భాస్కర్,గోలనుకొండ సాయికృష్ణ,గోలనుకొండ శ్రీను,గోలనుకొండ అంజయ్య,గొలనుకొండ మహేష్,గొలనుకొండ కృష్ణ,గోరుకంటి రమేష్ వారి కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్దమర్రిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి.03)
జనసముద్రం న్యూస్ మూడుచింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ప్రత్యేక చొరవతో జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ఉద్దమర్రి గ్రామానికి మంజూరు అయిన పది లక్షల రూపాయలతో మేడ్చల్ వ్యవసాయ మార్కెట్కమిటీచైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ స్థానిక నాయకులతో కలసి సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు దోసకాయల వెంకటేష్, పట్ట బాల్ నర్సింహా,సీనియర్ నాయకులునేమూరివిష్ణుగౌడ్,బొద్దులప్రసాద్,రాజిరెడ్డి,బస్వారెడ్డి,జగన్నాధం,జెర్రిపోతుల నర్సింలు,తూమ్ వేణుగోపాల్,వైద్యానాథ్,ఏటావాలి లక్ష్మణ్,తునికి వెంకటేష్,నర్సింలు,గోపిరెడ్డి,నాగేష్,పాండు, నవీన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# వేయి గొంతులు - లక్ష డప్పులు మహా ప్రదర్శన వాల్ పోస్టర్- కరపత్రలను విడుదల చేసిన

## తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్,మాదిగ విద్యార్థి సంఘం సంగారెడ్డి జిల్లా నాయకులు జంప్గి జాన్ మాదిగ

కంగ్టి ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి3:
సంగారెడ్డి జిల్లా నారాయణఖే నియోజవర్గం లోని కంగ్టి మండలపరిధిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్ ఆధ్వర్యంలో తడ్కల్ అంబేద్కర్ విగ్రహం వద్ద వేయి గొంతులు – లక్ష డప్పుల భారీ మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతంచేయాలనివాల్పోస్టర్,కరపత్రాలు,ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు లాల్ కుమార్ మాట్లాడుతూ..ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వేయి గొంతులు – లక్ష డప్పులు విజయవంతం చేయాలని మన తడ్కల్ క్లస్టర్ నుండి అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు మరియు కార్యవర్గం మాదిగ జాతి బిడ్డలు ఉప కులాలు, విద్యార్థులు ఉద్యోగులు, మేధావులు కార్మికులు





కూలీలు ప్రతి ఒక్కరూ ప్రజాస్వామిక వాదాలు ప్రతి మనిషికో సంకన డప్పు వేసుకొని పెద్ద ఎత్తున అందరము కలిసి వెళ్లి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల అంజయ్య బాన్సువాడ సాయిలు, సహాయ కార్యదర్శి చిలుక గంగారం,డప్పుల అధ్యక్షులు ఎం యాదయ్య, ఉపాధ్యక్షులు మోజెస్ ప్రధాన కార్యదర్శిలు ఎల్.గంగారం, బాన్సువాడ గ్రామ సహాయ కార్యదర్శి జబ్బ నాని,ముర్కుంజాల్ గ్రామ ప్రధాన కార్యదర్శిలు మేత్రి రాజు,ఘణపూర్ గ్రామ సహకార దర్శి ప్రధాన కార్యదర్శి మేత్రి సాయిలు,చాప్ట బి గ్రామ ప్రధాన కార్యదర్శులు రాజు,ఉపాధ్యక్షులు శ్రీకాంత్, గాంధీనగర్ గ్రామ సహాయకార్యదర్శిసాయిలు,గాజులపాడు,మొగులయ్య,చిలుక చిన్న గంగారం,ఎర్రోళ్ల యాదయ్య, పర్వయ్య, సాయిలు,ఎర్రోళ్ల యోహాన్,లింగోల యోహాన్,తుకారం,నాగేష్,జబ్బసాయికుమార్,సాయిలు,ఎర్రోళ్ల సాయిలు,రాజు తదితరులు పాల్గొన్నారు.

# చలో.. హైదరాబాద్ -వాల్ పోస్టర్ విడుదల



జనసముద్రం న్యూస్ కోహెడ
ఫిబ్రవరి 3: (కోహెడ ప్రసాదరావు)
ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో, ఎస్సీ ఏబీసీడీ ల వర్గీకరణ అమలు జాప్యాన్ని నిరసిస్తూ,శుక్రవారం 7వ తారీకు హైదరాబాద్ లో నిర్వహించే
వేయి గొంతులు – లక్ష డప్పులుభారీ సాంస్కృతిక కళా ప్రదర్శను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ కోహెడ మండల శాఖ పిలుపునిచ్చింది.

సోమవారం ఎమ్మార్పిఎస్ కోహెడ అధ్యక్షులు దబ్బెడ రాజు మాదిగ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద సీనియర్ మండల దళిత నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, కోహెడ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మలా జయరాజు,మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు, మంద మల్లేశం గార్ల చేతుల మీదుగా వేల గొంతులు, లక్ష డప్పుల తోభారీ సాంస్కృతిక మహా ప్రదర్శన అనే గోడ పత్రికను, కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా ధర్మయ్య, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బోయిని నిర్మలా జయరాజు,మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్ గార్లు మాట్లాడుతూ,

దేశ వ్యాప్తంగా ఉన్నఎస్సీ ఏబీసీడీల వర్గీకరణకు అనకూలంగా సుప్రీం కోర్ట్ తీర్పునిచ్చి 7 మాసాలు గడిచిపోయినప్పటికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నేటికి వర్గీకరణ చేయకపోవడం అన్యాయం అని అన్నారు. ఎస్సీ ఉపకులాలకు జరుగుతున్న విద్య ఉపాధి ప్రభుత్వ ఉద్యోగం వంటి అనేక రంగాలలో అన్యాయం జరుగుతుందని, ఇలాంటి సామాజిక దోపిడీ అన్యాయం జరుగకుండా ఉండాలంటే రాజ్యాంగ ఫలాలు అందరికీ సమాన స్థాయిలో ఉండాలని, ఆర్టికల్ 342 ప్రకారం వర్గీకరణ తప్పకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని,
తక్షణమే వర్గీకరణకు ఉపక్రమించాలని, మేమెంతో మా వాటా అంత అంటూ..
మా వాటా తేలేదాకా ఉద్యమం ఆపేది లేదని, దండోరా ఎమ్మార్ పిఎస్ జెండా నీడన మాదిగ జాతి, మరియు ఉప కులాల తరుపున పోరాటాలు చేస్తూనే ఉంటామని అన్నారు.
హైదరాబాద్ లో 7వ, తారీకు రోజున జరిగే వేయి గొంతులు – లక్ష డప్పుల మాదిగల భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు కోహెడ మండలం లోని అన్ని గ్రామాల ఎమ్మార్పిఎస్ కమిటీ సభ్యులు మాదిగ జాతి కులబందవులు, అనుబంధ సంఘాల నాయకులు, యువకులు, మహిళలు ఇంటికోక డప్పు తీసుకుని హైదరాబాద్ తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల వెంకట స్వామి,డా! వేల్పుల జయ శంకర్ గాదెపాక రవీందర్,లింగాల సాయన్న, పద్మారెడ్డి చేపూరి రవీందర్,చింతకింది శంకర్, వేల్పుల జాన్, పొన్నాల లక్ష్మణ్,మంకాల రమేష్,అందె బాబు,కనగండ్ల శంకర్ కాత కొమురయ్య, పొన్నాల శంకర్,వేల్పుల లక్ష్మీ నారాయణ, చుంచు మల్లయ్య,జెరిపోతుల రాజు, చిట్యాల నవీన్,మంద బాలయ్య, మంద కుమార్, కార్తీక్
మైసయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ బిజెపి రాష్ట్ర ప్రాంత పాలిత బడ్జెట్ గా ఉంది...

## సిపిఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్..

దామరచర్ల మండలం.ఫిబ్రవరి 3.
(జనసముద్రం న్యూస్):
పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలమైందని ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించిందని సిపియం పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్ నాయక్ అన్నారు,బడ్జెట్ కు నిరసనగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం చేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంబానీ,ఆదానీలకు మేలు చేసే విధంగా ఉందని పేదల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు,ఆర్ఎస్ఎస్,కార్పొరేట్ శక్తులు దేశ ప్రయోజనాలను బడ్జెట్ ను తమకు అనుకూలంగా నిర్ణయించే స్థాయికి బిజెపి అధికారం మోడీ ప్రభుత్వం దిగజారిందని వ్యవసాయ రంగాన్ని ఉపాధి రంగాన్ని,విద్య,వైద్యంపై బడ్జెట్ లో కేటాయింపులు జరగలేదని అత్యధికంగా పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీలో నిధులను పూర్తిగా తగ్గించి పేదల నోట్లో మట్టి కొట్టారని ఆరోపించారు,బిజెపి పాలిత రాష్ట్రాలకు కూటమి భాగస్వామ్యపక్షాల రాష్ట్రాలకు తప్ప బడ్జెట్లో కేటాయింపులుమిగతా రాష్ట్రాలకు కేటాయించలేదని



బడ్జెట్లోతెలంగాణరాష్ట్రానికి మొండి చూపించిందని కనీసం తెలంగాణ పదాన్ని ఎత్తడానికి కూడా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చొరవ చూపలేదని తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి చెందిన 8 మంది ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ రాష్ట్రానికి కేటాయింపులు చేయించడంలో చిత్తశుద్ధి చూపలేకపోయారని అన్నారు,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుండి ఒక పైసా కూడా కేటాయింపులుచేయించలేని బిజెపి కేంద్రమంత్రులు, ఎంపీల వల్ల ఈ రాష్ట్రానికి ఏమి ఉపయోగం అని అటువంటి వారికి ప్రజలు తగిన బుద్ధి చెపుతారని ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రజలందరూ తిరస్కరించి కేంద్ర ప్రభుత్వ తీరును ప్రజలు గమనించి తెలంగాణ పట్ల వ్యతిరేక మొండి వైఖరిని ప్రజలు ఖండించాలని అన్నారు.ఇట్టి సమావేశంలో సిపిఎం మండలకమిటీసభ్యులుపాపానాయక్,దయానంద్,కోటి రెడ్డి,ఎర్ర నాయక్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# జీతం కోసం రావడం లేదు పట్టభద్రుల జీవితాలు బాగుచేయడానికి

## వస్తున్న ఆగం కాకండి ఆలోచించండి





ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా ఈరోజు మంచిర్యాల బెల్లంపల్లిలో ప్రచారం నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మరియు పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించి తనకు మద్దతు ఇవ్వాలని కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఈ కార్యక్రమంలోసింగరేణి క్యాలరిస్ ఉన్నత పాఠశాల సంబంధించిన సుమారు 120 మంది ఉపాధ్యాయులు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు ని కలిసి వారి యొక్క సమస్యలను విన్నవించుకున్నారు తెలంగాణ రాష్ట్రంలోని ఐదు జిల్లాలలో మొత్తం తొమ్మిది సింగరేణి క్యాలరీస్ పాఠశాలలు ఉన్నాయని వాటిలో సుమారుగా120మందిఉపాధ్యాయులుపనిచేస్తున్నార ని వీరికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని అలాగే 12 నెలల జీతం వచ్చేలా కృషి చేయాలని కోరారు వాళ్ల కోరికను సానుకూలంగా స్పందించిన పట్టభద్రుడు ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు డి ఈ ఒ (ఆర్ జె డి)సంబంధిత శాఖలతో మాట్లాడి మీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు

# బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

## వొడితల ఇంద్రనీల్ బాబు జన్మదిన వేడుక

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి3:
హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విద్యార్థి యువత ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వొడితల ఇంద్రనీల్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొనికేక్కట్చేసిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎండి అన్వర్ వాహెబ్ ,మాజీ మార్కెట్ చైర్మన్ ఎడబోయిన తిరుపతి రెడ్డి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్,అక్కన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు యాస శ్రీనివాస్ ,పట్టణ విద్యార్థి అధ్యక్షులు బొజ్జ హరీష్,పట్టణ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్,అక్కన్నపేట మండల యూత్ అధ్యక్షులు చిట్యాల




సంపత్,భుఖ్య రాజు నాయక్,తిరుపతి నాయక్,జంగపల్లి రఘు,కొడముంజ రాజు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



జనసముద్రం న్యూస్ భీమారం ఫిబ్రవరి 3:
కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు భీమారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి 63 పై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాస్తారోకో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడేటి రవి మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , చెన్నూర్ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపెల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపినందుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు పెద్ద ఎత్తున నిధులు ఇస్తూ కొన్ని రాష్ట్రాలను విస్మరించడం తగదన్నారు కేంద్ర ప్రభుత్వం పెద్దన్నగా ఉండి అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, భీమారం మాజీ సర్పంచ్ గద్దె రాంరెడ్డి, అలకాటి తిరుపతి, భూక్య లక్ష్మణ్, అమర్ సింగ్, ఫక్రుద్దీన్, దుర్గం రాజు, భూమిని సుధాకర్, కొమ్ము అశోక్ యాదవ్, పాల్గొన్నారు

# గాంధారి మైసమ్మ జాతర ఆహ్వాన పత్రిక అందజేత

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 3:
ఫిబ్రవరి 14, 15,16 తేదీలలో జరిగే (బొక్కలగుట్ట) గాంధారి మైసమ్మ జాతర ఆహ్వాన పత్రికను ఆదివాసి నాయక్ పోడు హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, గాంధారి మైసమ్మ జాతరకు రావాలని సోమవారం రోజున జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డికి అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు బైరినేని అశోక్ , రఘు, సంజీవ్, పాల్గొన్నారు



# వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 03)
జనసముద్రం న్యూస్
వలిగొండ తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ధరణి పై ఎమ్మార్వో తో సమీక్ష నిర్వహించారు.
సిబ్బందితో మాట్లాడి పెండింగ్ లో అప్లికేషన్ లు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.
సిబ్బందిఅందరూసమయపాలనపాటించాలనిఆదేశించారు.కోర్ట్ రిజిస్టర్ ని పరిశీలించారు.రిజిస్ట్రేషన్ లు వెంటనే పూర్తి చేయాలి.ధరణి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలన్నారు.కుల ధ్రువీకరణ మరియు సేవలను వెంటనేపరిష్కరించాలి.కళ్యాణలక్ష్మిమరియుషాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి.సిబ్బందితో మాట్లాడి పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి.

# ఈ రోడ్డు ను బాగుపరచండి.

## రోడ్డు పై గుంతలు పూడ్చాలని వాహన దారుల ఆవేదనలు





జనసముద్రంన్యూస్ జమ్మికుంట (టౌన్)
ప్రతినిధి: 3 ఫిభ్రవరి
కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం ఇల్లందకుంట (అపర భద్రాద్రి) మండలం ఆవాస ప్రాంతంలో రోడ్డు పూర్తిగా గుంతలమయం కావడంతో వాహన దారులు, ఆటో డ్రైవర్లు,కార్మికులుతీవ్రమైనఆవేదనలువ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన మండలం అయినప్పటికీ అభివృద్ధి కి ఆమడదూరంలో ఉంది.
ఇల్లందకుంట నుండి సిరిసేడు మార్గమున గల ఈ రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.
పైపు లైన్ లీకేజీ మూలంగా రోడ్డు పై నీరు నిలిచియుండగా పూర్తిగా దుర్గంధం వెదజల్లుతుంది.
రోడ్డు కు ఇరువైపుల డ్రెయినేజీ కాలువల నిర్మాణం లేకపోవడంతో ఈ పరిస్థితి నెలకొంది.



తక్షణమే పాలకులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రోడ్డు పై ఉన్న గుంతలు పూడ్చాలని వాహన దారులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు కోరుతున్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# గీతా విద్యాలయంలో సామూహిక అక్షరాభ్యాసం



చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండిపట్టణంలోగీతా విద్యాలయం పాఠశాలయందు వసంత పంచమి సందర్భంగా సరస్వతి పూజనీ పురస్కరించుకొని 2025-26 విద్యా సంవత్సరానికి సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చాలా మంది తల్లిదండ్రులు పిల్లలకు అక్షరాభ్యాసం చేసుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గుర్రం ఆనంద రెడ్డి మాట్లాడుతూ.. వసంత పంచమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఆర్.లింగారావు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ఆవిష్కరణ



జనసముద్రంన్యూస్: లక్షెట్టిపేట:ఫిబ్రవరి 03: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకలు పోస్టర్ ను ఎమ్మార్పిస్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఐబీ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరగాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న మాదిగ, ఉపకులాలు, మాదిగ జాతి బిడ్డలు సంకన డప్పు చేతుల సద్ది పట్టుకొని మహా ప్రదర్శనకు హైదరాబాద్ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆవునూరి ప్రసాద్ మాదిగ,ప్రధాన కార్యదర్శి మంద మధు మాదిగ,పట్టణ అధ్యక్షులు కల్లేపల్లి విక్రం మాదిగ, ప్రధాన కార్యదర్శి, అడ్లూరు శివ మాదిగ, మండల గౌరవ అధ్యక్షులు తోటపల్లి మహేందర్ మాదిగ, రాష్ట్ర జిల్లా నాయకులు శనిగారపు లింగన్న,ఆవునూరి లచ్చన్న, ముల్కల రంజిత్,ముల్కలరామదాస్,చిప్పకుర్తినారాయణ,లింగంపల్లి వెంకటేష్,తగరపు సత్యం, కుశనపల్లి రాములు మంద భీమయ్య, కలమడుగు సిసింద్రీ, శాతరాజు రాజేష్, దర్శనాల నవీన్, ప్రశాంత్ మాదిగ కుల బాంధవులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రముల వితరణ

**-లయన్ డాక్టర్ ప్రసాదరావు జన్మదినోత్సవం సందర్భంగా**
**-లయన్స్ క్లబ్ ప్రతినిధులు హాజరు**



జనసముద్రం న్యూస్,కోహెడ, ఫిబ్రవరి 3: సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో లయన్ డాక్టర్ కోహెడ ప్రసాదరావు జన్మదినోత్సవం పురస్కరించుకుని గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను ఆదివారం వితరణ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో లయన్ ప్రసాదరావు గారికి శాలువా కప్పి అనంతరం కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఆలయం డాక్టర్ కోహెడ ప్రసాదరావు దంపతులు కోహెడలోని పారిశుధ్య కార్మికులు 12 మందికి మరియు మరో ఇద్దరు ఇతరులకు నూతన వస్త్రాలను, బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ కార్యదర్శి కందారపు ప్రసాద్ (ల్యాబ్), ఫాస్ట్ జోనల్ చైర్పర్సన్ దొమ్మాట జగన్ రెడ్డి, క్యాబినెట్ సభ్యులు డాక్టర్ ఇంద్రసేనారెడ్డి డాక్టర్ తిరుపతిరెడ్డి ఫాస్ట్ ప్రెసిడెంట్ పొన్నాల లక్ష్మణ్, సీనియర్ సభ్యులు పేర్యాల సుధాకర్ రావు, ముంజ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# కమాన్ ఫార్మసి ని ప్రారంభించిన ఎమ్మెల్సీ "కల్వకుంట్ల కవిత".



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3) కరీంనగర్ కరీంనగర్ నగరంలో కమాన్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసినటువంటి కమాన్ ఫార్మసీని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సోమవారం రోజు ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ షాపు కమాన్ ఫార్మసి నిర్వహకులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ఫార్మసి రంగంలో వీరు రాణించాలని ఈ ఫార్మసి ద్వారా ప్రజలకు సేవ చెయ్యాలని వారు ఆకాంక్షించారు. కరోనా సమయంలో నిత్యం భయపడ కుండా ప్రజలకు సేవ చేసిన ఫీల్డ్ మెడికల్ ఫీల్డ్ ప్రజలకు తమ హెల్త్ పట్ల అవగాహన కల్పిస్తూ ఎప్పటికప్పుడు మందులను అందిస్తున్నది మెడికల్ ఫీల్డ్ అని ఇది పవిత్రమైన రంగం అని వారు అన్నారు.

కరోనా సమయంలో వారు స్వయంగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలకు కాపాడటానికి 24 గంటలు పనిచేసి మందులను ప్రజలకు అందించారో మన అందరికీ తెలుసని అ సమయంలో కుటుంబ సభ్యులే మన వద్దకు రావాలంటే భయపడే పరిస్థితులలో కూడ ప్రజలకు సేవ చేసిన మెడికల్ రంగంలోకి అని వారు అన్నారు.

ప్రజలు ఇప్పటికీ ఏ ఆరోగ్య సమస్య వచ్చిన హాస్పిటల్ కంటే ముందుగా మెడికల్ షాపులకు వద్దకు వెళ్లి మాకు ఇలా ఆరోగ్య సమస్య ఉందని ముందుగా వెళ్ళేది మెడికల్ షాపులకే అని వారు అన్నారు.

ఈ కమాన్ ఫార్మసి వ్యాపారం బాగా వృద్ధి చెందాలని వారికి మనస్పూర్తిగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నగర మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, శాసనమండలి మాజీ సభ్యులు నారదసు లక్ష్మణరావు, చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్, సుడా మాజీ చైర్మన్ జీవి రామకృష్ణారావు, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, తాటి ప్రభావతి, షర్ఫోద్దీన్, నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పొన్నం అనిల్ గౌడ్, మైఖేల్ శ్రీనివాస్, దండబోయిన రాము, మడిపల్లి వినీత్, పూసల రణదీర్, రమేష్ గౌడ్, అవుదుర్తి విజయకుమార్, బలసురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే పాయం.



జనసముద్రం న్యూస్ ,పినపాక, ఫిబ్రవరి 3.
పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ ని సోమవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. మండలంలోని అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులతో కలిపి టోర్నమెంట్ నిర్వహించడం వలన అన్ని శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు నెలకొంటాయని అన్నారు. యువత చదువు తో పాటు క్రీడలలో రాణించడం వలన పుట్టి పెరిగిన గ్రామాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా పినపాక మండల కేంద్రంలోని గోపాలరావుపేట గ్రామంలో ఉన్న ఈ క్రీడా ప్రాంగణాన్ని అధికారికంగా తీసుకొని అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, బూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, సనప భరత్, ముక్కు మహేష్ రెడ్డి, కట్టా శ్రీనివాసరావు,కొంపెల్లి సంతోష్, దొడ్డ శ్రీనివాస్, గాడుదల దిలీప్, నిమ్మలింగారెడ్డి,నగేష్, కోటి, జగదీష్, సాయి ప్రకాష్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా టీచర్ ఉద్యోగాల్లో సర్టిఫికెట్స్ రివెరిఫికేషన్ జరగాలి

## టి ఎస్ ఎస్ ఓ తెలంగాణ సామాజిక విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
ఇటీవలే జరిగిన డిఎస్సి టీచర్ ఉద్యోగ నియామకాల లో అవకతవకలు జరిగి 35 మంది నకిలీ బోనాఫైడ్, ఈ డబ్లూ ఎస్ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు పొందడంతో హైదరాబాద్ డి ఈ ఓ వారిని ఉద్యోగాల్లో నుండి తొలగించడం శుభ పరిణామం, ఇదే మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలో నకిలీ ధ్రువ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని వెంటనే తొలగించాలి,

నకిలీ బోనఫైడ్ ఇచ్చిన ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల సన్ షైన్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పై చీటింగ్ కేసు నమోదు చేసి, పాఠశాల గుర్తింపును వెంటనే రద్దు చేయాలి,వెరిఫికేషన్ లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి,ఆదిలాబాద్జిల్లాలో టీచర్ ఉద్యోగాలలో హడావిడి వెరిఫికేషన్ జరిగింది,ఏళ్ల తరబడి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు అన్యాయం చేస్తూ, విద్యాశాఖ వెరిఫికేషన్ సరళిపై అనేక అనుమానాలు ఉన్నాయని, పి ఈ టి వ్యాయమ ఉపాధ్యాయ ఉద్యోగాల్లో ఇష్టా రాజ్యాంగా నియామకాలు జరుగాయని లి టి ఎస్ ఎస్ ఓ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులుజాడి వెంకటేష్ నేతలి అన్నారు,

ఆరుకాలం అప్పులు చేసి కోచింగ్ సెంటర్ లలో నిరుపేదనిరుద్యోగులజీవితాలు గడిచిపోతున్నాయని, పలుకుబడితో అక్రమ మార్గాల్లో, నకిలీ పత్రాలతో ఉద్యోగాలు పొందిన వారిని, వారికీ సహకరించిన పాఠశాలయాజమాన్యాలను,సంబంధితఅధికారుల ను వదిలిపెట్టబో మని,నిజమైన అభ్యర్థులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని లి టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాంబ్లె ప్రజ్ఞశీల్లి అన్నారు ,జిల్లా అధికారులు స్పందించకుంటే నిరుద్యోగులు, డి ఎస్సి అభ్యర్థులు, విద్యార్థి సంఘాలతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి పిలుపు ఇస్తామని టి ఎస్ ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాడి వెంకటేష్ నేత అన్నారు,

ఫేక్ బోనాఫైడ్ సర్టిఫికెట్స్ అంశం పై విద్యాశాఖ ప్రైవేట్ సదరు పాఠశాలపై తీసుకున్న చర్యలు ఏంటో విద్యార్థులకు చెప్పాలన్నారు,

(ఈ డబ్లు ఎస్)సర్టిఫికెట్స్ తో అక్రమంంగా ఉద్యోగాలు పొందిన వారికీ సహకరించిన వారిపై చర్యలు తీసుకోవాలి అన్నారు,

నకిలీ దివ్యాంగా సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు పొందిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి అన్నారు,

సాక్ష్యత్తు సీఎం చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రం అందుకున్న వారికీ కాకుండా జిల్లా విద్యాశాఖ వారు వేరే వాళ్లకు ఉద్యోగాలు కట్టబెట్టిన విచిత్ర సందర్భాలు

ఈ నియామకాల్లో జరిగాయన్నారు ,

వెంటనే ఆదిలాబాద్ సహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలో జరిగిన టీచర్ ఉద్యోగాల రీవెరిఫికెషన్ జరపాలని జిల్లా కలెక్టర్ గారు జిల్లా విద్యాశాఖాధికారికి ఆదేశాలు జారిచేయాలనీ కోరారు,

నిజమైన మెరిట్ అభ్యర్థులకు న్యాయం చేయాలనీ, నకిలీ సర్టిఫికెట్స్ తో ఉద్యోగాలు పొందిన వారిని తొలగించి తరువాతి మెరిట్ లో వచ్చిన నిజమైన అభ్యర్థులతో టీచర్ ఉద్యోగాల భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు, లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాలు, డిఎస్సి అభ్యర్థులు,నిరుద్యోగ సంఘాలతో కలిసి జిల్లాల డి ఈ ఓ ఆఫీస్, కలెక్టరేట్ ఆఫీస్ ముట్టడి ప్రణాళిక రూపొందిస్తామని నాయకులు అన్నారు,



## భూధాన్ పోచంపల్లి ని సందర్శించిన వివిధ దేశాలకు చెందిన 16మంది ప్రతినిధుల బృందం -చేనేత కళా నైపుణ్యం చూచి అబ్బురపడ్డ ప్రతినిధులు





యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.03) జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో చేనేత పట్టు వస్త్రాలకు ప్రసిద్ధిగాంచిన భూదాన్ పోచంపల్లి కి సోమవారం నాడు వివిధ దేశాలకు చెందిన 16 మంది ప్రతినిధుల బృందం సందర్శించారు.దేశ రాజధాని న్యూఢిల్లీలో గల నేషనల్ డిఫెన్స్ కాలేజీలో శిక్షణ పొందుతున్న ఈబృందం స్టడీ టూర్ లో భాగంగా సందర్శించినట్లు వీరి వెంట విచ్చేసిన సంబంధిత శాఖ ఆర్.డి.డి పద్మ తెలిపారు.జిల్లా కేంద్రం నుండి అదనపు కలెక్టర్ గంగాధర్ హాజరయ్యారు.ఈ బృందం నేరుగా ఇక్కడి గ్రామీణ పర్యాటక కేంద్రాన్నిసందర్శించి,చిత్రప్రదర్శననుతిలకించారు. చేనేత కార్మికుడుమగ్గం నేయడాన్నిచూచి,ఆశ్చర్య చకితులయ్యారు.స్థానిక కళా పునర్వి కేంద్రాన్ని సందర్శించి వస్త్ర తయారీకి ఉపయోగించే నూలును,గ్రాఫ్ద్వారానూలుపైడిజైన్ వేయడాన్ని, చిటికీలు కట్టడాన్ని ఆసు పోయడాన్ని,కండెలు పట్టడ్డాన్ని,పరికరాలను తిలకించారు.
ఆర్.డి.డి పద్మ,కలా పునర్వి ప్రొఫెసర్ భాస్కర్ చేనేత పనితీరును వివరించారు.అనంతరం ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కాంప్లెక్స్,చేనేత సహకార సంఘంర్శించిచేనేత వస్త్రాలను తిలకించారు.
బృందం ప్రతినిధులు చేనేత కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు.స్థానిక ఎంపీడీవో భాస్కర్,ఎమ్మార్వై వెంకట్ రెడ్డి,తదితర అధికారులు వెంట పాల్గొనగా, ఎస్సై భాస్కర్ రెడ్డిబందోబస్తు కల్పించారు.

## ఎంపిపిఎస్ అకాపెల్లిగుడెం లో వసంత పంచమి వేడుకలు 12 నూతన విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని ప్రారంభించిన ఎంఈఓ

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 3
జన్నారం మండలంలోని పొనకల్ పట్టణ గ్రామంలోని అకాపెల్లిగుడెంలోనీ ఎంపీపీ ఎస్ పాఠశాలలోవసంతపంచమిని ఎంతో ఉత్సాహంతో, భక్తితో ఆనందంగా జరుపుకుంది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ విజయ్ కుమార్ హాజరయ్యారు, ఆయన లాంఛన ప్రాయంగా దీపం వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయులు, పెద్దల మార్గదర్శకత్వంలో 12 మంది యువ విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్ని ప్రారంభించిన అక్షరభ్యాసం వేడుక ఈ కార్యక్రమంలో ముఖ్యమైన ఆకర్షణగా నిలిచింది.
ఈ విశేషమైన సందర్భం మా పాఠశాలకు గర్వించదగిన విజయాన్ని సూచిస్తుంది, విద్య మరియు సాంస్కృతిక సంప్రదాయాల పట్ల మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది.
ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో చురుకుగాపాల్గొన్నందుకువిద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సిబ్బందికి ఎంఈఓ విజయ్ సర్ కృతజ్ఞతలు తెలిపారు.
ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయుడు జజల శ్రీనివాస్, కరుణామాదమ్, తేజామాదమ్, శ్రీలతా మరియు అంగన్వాడీ ఉపాధ్యాయులు వీణ మరియు సరస్వతి హాజరు మరియు విలువైన సహకారం అందించారు, వారి అంకితభావం కార్యక్రమం సజావుగా జరగడానికి కావడానికి దోహదపడింది. తల్లిదండ్రులు మరియు విద్యార్థుల ప్రమేయం ఈ సందర్భం యొక్క చైతన్యాన్ని పెంచింది, ఇది ఒక చిరస్మరణీయ సంఘటనగా మారింది. భవిష్యత్తులో ఇలాంటిమరిన్ని సాంస్కృతిక, విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులువిద్యార్థులువిద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తాజా వార్తలకోసం మా వెబ్‌సైట్ మరియు యూట్యూబ్ ఛానల్‌ను సందర్శించండి మరియు సబ్‌స్క్రైబ్ చేసుకోండి
94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com
BABA FLEX PRINT & STICKER LINE

## చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం పంపిణీ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సోమవారం, ఫిబ్రవరి 3:- బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామపంచాయతీ నందు పేరబత్తిని నీలమ్మ భర్త దాసు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందినది. అట్టి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ కమిటీ ఓదార్పునిస్తూ చంద్ర శ్రీ లక్ష్మీ కిరణ్, మర్సకట్ల సంజీవరావు వారి ఆర్థిక సహకారంతో ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ కమిటీ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గతం బాలరాజు, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కోశాధికారి మర్సకట్ల సంజీవరావు, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, ఖమ్మంపాటి యోహాన్, సభ్యులు సోమ శాంతయ్య, దిరీపురపు సత్యనారాయణ, లింగాల అంజి, యూత్ కమిటీ సభ్యులు ముళ్లపాటి అబ్రహం, గుజ్జు సురేష్, పాగి కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు పేరబత్తిని పరంజ్యోతి, కొల్లి ఆనందం, ఖమ్మంపాటి యాకోబ్, పెరబత్తి శీను, పేరభత్తిని ఏసు, పేరబత్తిని భూషణం, ముళ్లపాటి పేతురు, మొదలగు వారు పాల్గొన్నారు.

## హుజురాబాద్ వైన్ షాప్ లపై మున్సిపల్ అధికారుల దాడులు

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి ఫిబ్రవరి 3) హుజురాబాద్ పట్టణంలోని పలు వైన్సులపై మున్సిపల్ అధికారులు సోమవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైన్స్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడం పట్ల వారు వైన్స్ యజమానులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాగేంద్ర వైన్స్, మందాకిని వైన్స్ యజమానులకు 5వేల రూపాయల చొప్పున జరిమానగా విధించారు. మరోసారి పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోతే షాపులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కే సమ్మయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ ఆర్.భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ యం కిషన్ రావు, వార్డు అధికారులు ఆర్. బాలగంగాధర్ తిలక్, సంపత్, ఎన్విరాన్ మెంటల్ ఇంజినీర్ పి వినయ్, సానిటరీ జవాన్లు ఆర్ సుధీర్, ఎ. రమేష్, పి అనిల్ కుమార్, టి కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.



## కాజీపేట్-అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించాలి.

### జమ్మికుంట రైల్వే స్టేషన్ కేంద్రం గా పెరుగుతున్న ప్రయాణికులు, వ్యాపారస్తులు







జనసముద్రం న్యూస్
జమ్మికుంట (టౌన్) ప్రతినిధి: 3 ఫిబ్రవరి
దక్షిణ మధ్య రైల్వే ముఖ్య కేంద్రం లో ప్రధానమైన జంక్షన్ కాజీపేట. గతంలో కాజీపేట నుండి అజ్ని వరకు నడిచే ప్యాసింజర్రైలు(పేదల రైలు) ను తిరిగి పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.
కాజీపేట నుండి ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట రైల్వే స్టేషన్ మీదుగా ప్రయాణికుల సంఖ్య రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో తిరిగి ప్యాసింజర్ రైలు పునరుద్ధరించాలని వేడుకుంటున్నారు.
ప్రతిరోజు నిత్యం జమ్మికుంట నుండి ప్రయాణికులతో పాటుగా వ్యాపారాలు పక్క రాష్ట్రం మహారాష్ట్ర వరకు ఎగుమతులు అవుతున్న నేపథ్యంలో తక్షణమే దక్షిణ మధ్య రైల్వే అధికారి స్పందించి యధావిధిగా కొనసాగించాలని, పలు ఎక్స్ ప్రెస్ రైళ్ళ కు హాల్టింగ్ ఇవ్వాలని పెద్ద మొత్తంలో ప్రయాణికులు,వ్యాపారస్తులు కోరుతున్నారు.

## పోస్టల్ ఆవిష్కరణ లక్ష డప్పు లు వేల గొంతుకలు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు పోస్టర్ ఆవిష్కరణ హరిజనవాడలో జరిగినది

జనసంద్రం ఫిబ్రవరి 3 హుజూర్నగర్ నియోజకవర్గం
ఆర్సి అలవాల రవికుమార్
లక్షల డప్పుకులు వేల గొంతుకలు చలో హైదరాబాద్ గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాది గ గారి పిలుపుమేరకు ఫిబ్రవరి ఏడో తారీఖున జరగబోయే కార్యక్రమమును గూర్చి పోస్టర్ ఆవిష్కరణ హుజూర్నగర్ పట్టణంలోని హరిజనవాడలో జరిగినది.
ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటేశ్వర్లు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చింతిరాల నాగయ్య మాజీ కౌన్సిలర్ మీసాల కిరణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ కష్టాల శ్రవణ్ కుమార్ పట్టణ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మీసాల శరత్ మరియు మంద వెంకటేశ్వర్లు పట్టణ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు పల్లె క్రాంతి మేళ్లచెరువు లక్ష్మయ్య సోంపంగు రవీందర్ చిరంజీవి వెంకన్న నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు కష్టపడి చదివితే విజయం మీ వెంటే: సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.శివ




జన సముద్రం న్యూస్,
చిన్నశంకరంపేట మండలం 3 మెదక్ జిల్లా:
విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సానీక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా.శివ తెలిపారు. సోమవారం ఖాజాపూర్ తండాలో గురుకుల పాఠశాల ఎంట్రన్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ వారి సహకారంతో ఉచిత పుస్తకాలను అందించారు. అలాగే ఇంగ్లీష్ గ్రామర్, మోటివేషన్ పుస్తకాలను అందించారు. విద్యార్థులకు సాయంత్రం వేళ ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షలకు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో భాస్కర్, స్వరూప, చరణ్, దాసు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram